# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జనశ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 01 సంచిక : 302, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -06 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## యూఎస్ సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌గా 13 ఏళ్ల బాలుడు.. ప్రకటించిన ట్రంప్



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏం చేసినా సంచలనమే. ఆయన తీసుకునే నిర్ణయాలు ప్రపంచ దేశాలను ఆశ్చర్యానికి గురి చేస్తుంటాయి. ఎప్పటిలాగే ట్రంప్ తాజాగా ఓ షాకింగ్ నిర్ణ యం తీసుకున్నారు. ఓ 13 ఏళ్ల బాలుడిని అమెరికా సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ గా నియమించారు. అధ్యక్ష బాధ్యతలు మిగతా..2లో

## రాబోయే 25 ఏళ్లలో అతిపెద్ద ముస్లిం దేశంగా భారత్!



న్యూఢిల్లీ : రాబోయే 25 సంవత్సరాలలో అంటే2050 నాటికి.. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ మతాన్ని అను సరించే వారి సంఖ్య ఇస్లాంను అనుసరించే వారి సంఖ్యకు దాదాపు సమానంగా ఉం టుందని ప్యూ రీసెర్చ్ నివేదిక వెల్లడి ంచింది. ఐరోపాలో రాబోయే రెండున్నర దశాబ్దాలలో ముస్లిం జనాభా మొత్తం జనా భాలో 10 శాతానికి చేరుకుం టుందని అంచనా వేసింది.

## ఎంపీ స్థానాల పునర్విభజనపై హీరో విజయ్ ఆందోళన



- జనాభా లెక్కల ఆధారంగా ఎంపీ స్థానాల పునర్విభజన చేయాలనుకుంటున్న కేంద్రం
- దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న విజయ్

## ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా?: వైసీపీపై షర్మిల ఫైర్




- పోలవరం ప్రాజెక్టు నిర్వీర్యం చేసే కుట్రలో చంద్రబాబు భాగస్వామి అంటూ షర్మిల వ్యాఖ్యలు
- ఈ కుట్రకు కర్త, కర్మ, క్రియ జగనే అంటూ విమర్శలు
- పోలవరంపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదని స్పష్టీకరణ

# జగన్ గతాన్ని మరిచిపోయారు అధ్యక్షా

## బాధ్యతలు వద్దు.. హెూదా కావాలా? జగన్ పై లోకేశ్ ఫైర్

- ఆయనకు ప్రధాన ప్రతిపక్ష నేత హెూదా ఇచ్చేందుకు రూల్స్ ఒప్పుకోవడం లేదు
- మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై మంత్రి నారా లోకేశ్ ఫైర్ అయ్యారు.
- సెక్షన్ 121 సి ప్రకారం ఏదైనా సభలో సభ్యుల సంఖ్యలో పదో వంతు ప్రతిపక్షానికి ఉండాలని లోక్ సభలో రూలింగ్ ఉంది
- ఉపముఖ్యమంత్రికి జడ్ కేటగిరి భద్రత ఉంటే మాజీ సీఎం జగన్ కు జడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పిస్తున్నట్లు వివరించారు
- స్పీకర్ అయ్యన్నపాత్రుడితో పాటు మంత్రులు లోకేశ్, నాదెండ్ల మనోహర్ తదితరులు ఈ రోజు అసెంబ్లీలో వైసీపీని టార్గెట్ చేశారు



2లో

అమరావతి : వైసీపీ అధినేత జగన్ కేంద్రంగా బుధవారం అసెంబ్లీలో అధికార పక్షం నిప్పులు చెరిగింది. వరుస పెట్టి మంత్రులు జగన్‌పై విమర్శల తూటాలు పేల్చారు. ముఖ్యంగా బుధవారం స్పీకర్ అయ్యన్న పాత్రుడు జగన్‌ను ఉద్దేశించి.. విడుదల చేసిన రూలింగ్ పై సభలో చర్చ జరిగింది.

## జగన్ వర్సెస్ ?పవన్.. ఏపీలో పొలిటికల్? హీట్?



2లో

అమరావతి : ఏపీలో ఎండలు ఇప్పుడిప్పుడే పెరుగుతున్నాయి.. మరో వైపు పొలిటికల్?హీట్?కూడా పెరుగుతోంది. కొద్దిరోజుల కిందట అసెంబ్లీ బడ్జెట్?సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలకు వైసీపీ అధినేత వైఎస్?జగన్?తన మిగిలిన పదిమంది పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి హాజరయ్యారు. కేవలం 11 నిమిషాలపాటే అసెంబ్లీలో ఉండి వెళ్లిపోయారు. అటెండెన్స్?కోసమే ఆయన వచ్చాడని టీడీపీ ఆరోపించింది. ఆ తర్వాత ఈ రోజు జగన్?తన పార్టీ కేంద్ర కార్యాల యంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కూటమి ప్రభు త్వంపై విమర్శలు చేస్తూనే జనసేన పార్టీ అధినేత మిగతా..2లో



## వారిపై సభా హక్కుల కమిటీకి ఫిర్యాదు చేయాలి: స్పీకర్ ను కోరిన మంత్రి నాదెండ్ల

- ఓ పార్టీ సభ్యులు అసెంబ్లీ హుందాతనాన్ని దెబ్బతీస్తున్నారన్న మంత్రి నాదెండ్ల
- ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని విమర్శలు
- స్పీకర్ తీసుకున్న రూలింగ్ పూర్తిగా సమంజసమైనదని వెల్లడి

## బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ: జగన్



- తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో జగన్ మీడియా సమావేశం
- అసెంబ్లీలో ప్రతిపక్షం మాటలు వినే పరిస్థితి లేదని ఆగ్రహం
- అందుకే మీడియా ముందుకు వచ్చామన్న మాజీ సీఎం
- ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లలోనూ మోసం తప్ప ఏమీ లేదని ఎద్దేవా
- ఇప్పటివరకు చంద్రబాబు ఇచ్చింది బోడి సున్నా అంటూ విమర్శ

అమరావతి : 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ' అని ఎన్నికల్లో ప్రచారం చేసిన చంద్రబాబు ఇప్పుడు మోసం తప్ప ఏమీ చేయడం లేదని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. మిగతా..2లో

# కాంగ్రెస్ పార్టీ దగాకోరు నైజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు

## భూములు అమ్మితే కానీ ప్రభుత్వాన్ని నడపలేని స్థితి రేవంత్ సర్కార్‌ది : కేటీఆర్

- గచ్చిబౌలి పరిధిలో ఉన్న ఈ 400 ఎకరాల భూములను అమ్మడం లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్
- అసెంబ్లీని మోసం చేసిన రేవంత్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ప్రభుత్వ భూములను అమ్ముకుంటే కాని ఆదాయం సమకూర్చుకోలేని స్థాయికి రేవంత్ సర్కార్ దిగజారింది
- తమ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులతో ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు
- గల్లీలో గాలిమాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, ఢిల్లీకి మాత్రం ధనం మూటలు మోయడాన్నే జీవిత లక్ష్యంగా పెట్టుకున్నారు



హైదరాబాద్ : భూములు అమ్మితే కానీ ప్రభుత్వాన్ని నడపలేని స్థితికి తెలంగాణను సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రూ. 30 వేల కోట్ల నిధుల సమీకరణ కోసం తాజాగా హైదరాబాద్‌లోని విలువైన భూములను అడ్డికిపావుశేరు మిగతా..2లో

## భారతదేశంపై సుంకాలు విధిస్తామన్న ట్రంప్.. ఏప్రిల్ 2 నుంచి అమలు..!



2లో

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా కాంగ్రెస్(పార్లమెంటు)ను ఉద్దేశించి ప్రసంగించారు. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అమెరికా కాంగ్రెస్‌ను ఉద్దేశించి చేసిన తొలి ప్రసంగం ఇది. ప్రపంచం మొత్తం ట్రంప్ ప్రసంగాన్ని చూస్తోంది. ఈ తరుణంలో ఆయన సుంకాలపై సంచలన ప్రకటన చేశారు. తమ నుంచి ఎవరు సుంకాలు వసూలు చేసినా, వారి నుంచి సుంకాలు వసూలు చేస్తామని ట్రంప్ ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా కాంగ్రెస్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. అతను సుంకాల విషయంలో భారతదేశం మరియు చైనాలను ఇరుకున పెట్టాడు. భారత్, చైనా సహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అమెరికా నుంచి ఎవరు సుంకాలు వసూలు చేసినా, వారి నుంచి సుంకాలు వసూలు చేస్తామని ట్రంప్ అన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ తన ప్రభుత్వ పనితీరు గురించి వివరించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థులపై కాంగ్రెస్ ఫోకస్.. సీఎంతో మీనాక్షి నటరాజన్ భేటీ

- బుధవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ భేటీ
- సీఎం నివాసంలో రేవంత్ రెడ్డి, మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమై ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చించారు
- పీసీసీసీ పెద్ద ఎత్తున దరఖాస్తులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది
- ఎమ్మెల్సీ అవకాశం కోసం భారీగా పోటీ ఉన్న నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు

2లో



హైదరాబాద్ : ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టింది. బుధవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ భేటీ అయ్యారు. సీఎం నివాసంలో రేవంత్ రెడ్డి, మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమై ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చించారు. సుమారు గంటకు పైగా జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఎలాంటి విధి విధానాలు పాటించాలనేదానిపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అవకాశం కోసం భారీగా పోటీ ఉన్న నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు విషయంలో ఏ రకంగా వడపోత చేపడితే పార్టీకి ఇబ్బందులు లేకుండా ఉంటుంది అనే అంశంపై చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే నిన్న మెదక్, మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గ నేతలతో మీనాక్షి నటరాజన్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు సంబంధించిన ఫీడ్ బ్యాక్ పై సీఎంతో మీనాక్షి చర్చించినట్లు తెలుస్తోంది. కాగా కాంగ్రెస్ పార్టీకి లాయల్ గా ఉండేవారికే ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని పార్టీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పీసీసీసీ పెద్ద ఎత్తున దరఖాస్తులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. కాగా రేపు కేబినెట్ భేటీ జరగనున్నది. అనంతరం కేబినెట్ నిర్ణయాలు, ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో అధిష్టానంతో చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లుండి మరోసారి ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మిగతా..2లో

## పవన్ కు వచ్చిన మెజారిటీ ఎంత, జగన్ కు వచ్చిన మెజారిటీ ఎంత?: నారా లోకేశ్



- పవన్ కల్యాణ్ పై జగన్ వ్యాఖ్యలు
- జగన్ దిగజారుడు వ్యాఖ్యలు చేశారన్న నారా లోకేశ్
- అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని వ్యాఖ్యలు

అమరావతి : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేశ్ స్పం దించారు. ఆ మనిషి కార్పొరేటర్ కు ఎక్కువ... ఎమ్మెల్యేలకు తక్కువ... జీవితంలో ఒక్క సారి ఎమ్మెల్యే అయ్యాడు అంటూ పవన్ పై జగన్ వ్యాఖ్యలు చేశారు.

## భారతదేశంపై సుంకాలు విధిస్తామన్న ట్రంప్..

# ఏప్రిల్ 2 నుంచి అమలు..!

మొదటి పేజి తరువాయి

అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ జాయింట్ సెషన్‌లో డొనాల్డ్ ట్రంప్ ప్రసంగించారు. జనవరి 20న అధికారంలోకి వచ్చిన తర్వాత తన ప్రభుత్వం ఏమి చేసిందో, భవిష్యత్తు ప్రణాళికలు ఏమిటో ఆయన వివరించారు. ఈ సందర్భంగా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించడానికి ప్రయత్నిస్తూనే ఉంటానని ట్రంప్ అన్నారు. అమెరికా త్వరలోనే తిరిగి అగ్రస్థానానికి వచ్చిందని అన్నారు. అమెరికా గర్వం తిరిగి వచ్చిందని ట్రంప్ అన్నారు. విశ్వాసం తిరిగి వచ్చిందన్నారు. నాలుగేళ్లు, ఎనిమిదేళ్లలో సాధించిన దాని కంటే ఎక్కువగా తాను ఈ 43 రోజుల్లోనే సాధించినట్లు తెలిపారు. 6 వారాల్లో 400 కి పైగా నిర్ణయాలు తీసుకున్నానన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని అన్నారు. అమెరికాను మళ్ళీ గొప్పగా మార్చడానికి అందరూ కలిసి పనిచేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. WHO నుండి వైదొలగాలని నిర్ణయించుకున్నానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. తన మొదటి పదవీకాలంలో చాలా నియమ నిబంధనలు రూపొందించానని, ఈసారి కూడా అదే చేస్తున్నానన్నారు. అమెరికాకు వాక్ స్వాతంత్ర్యం తిరిగి వచ్చింది. అమెరికా అధికారిక భాషగా ఇంగ్లీషును చేస్తూ ఒక ఉత్తర్వుపై సంతకం చేశానని ట్రంప్ తెలిపారు. ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలకు నియామకాలు చేపడతామని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. బిడెన్‌ను లక్ష్యంగా చేసుకుని ట్రంప్ మాట్లాడుతూ, తన ప్రభుత్వ హయాంలో గుడ్ల ధరలు ఆకాశాన్నంటాయని అన్నారు. కానీ ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతున్నామన్నారు. ఒక విద్యుత్ ప్లాంట్ నిర్మిస్తున్నామని, తమ ప్రభుత్వం అలాస్కాలో గ్యాస్ పైప్‌లైన్‌పై కూడా పని చేస్తోందన్నారు. పన్ను చెల్లింపుదారుల డబ్బును ఆదా చేయడానికి, %ఇూ+జు%ని ఏర్పాటు చేసామన్నారు. దాని బాధ్యతను ఎలోన్ మస్క్‌కి అప్పగించానని, అతను ఇక్కడ ఉన్నట్లు తెలిపారు. భారీ పన్ను కోతలను ప్రకటించారు డోనాల్డ్ ట్రంప్. చైనా, భారత్, బ్రెజిల్ వంటి దేశాలు మన నుంచి సుంకాలు వసూలు చేస్తున్నాయని, ఇది మంచిది కాదన్నారు. ఏ దేశం మన నుండి సుంకాలు వసూలు చేసినా, మనం కూడా వారి నుంచి వసూలు చేస్తామని ఆయన అన్నారు. ఇది ఏప్రిల్ 2 నుండి ప్రారంభమవుతుంది. అమెరికాను మళ్ళీ ధనవంతులుగా మార్చడానికే సుంకాలు అని ట్రంప్ అన్నారు. తన ప్రసంగంలో, ట్రంప్ పోలీసుల కోసం ఒక కీలక ప్రకటన చేశారు. అమెరికాలో పోలీసు అధికారిని చంపడం మరణశిక్ష అని ఆయన అన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడానికి తాను అన్ని ప్రయత్నాలు చేస్తానని ట్రంప్ అన్నారు. ఉక్రెయిన్‌ను రక్షించడానికి డబ్బు ఖర్చు చేసామని, అలాగే శాంతి కోసం కృషి చేస్తూనే ఉంటామన్నారు. యుద్ధంలో సామాన్యులు చనిపోతారని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత మంగళవారం ట్రంప్ తొలిసారిగా కాంగ్రెస్ (పార్లమెంట్)ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా, ఆయన భార్య మెలానియా సాధారణ నేపథ్యాల నుండి చాలా మందిని ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించారు. వారిలో గత సంవత్సరం తుపాకీదారుడి చేతిలో మరణించిన అగ్నిమాపక సిబ్బంది కుటుంబాన్ని, రష్యా ప్రభుత్వం బందీగా ఉంచిన అమెరికన్ టీచర్‌ను, అక్రమ వలసదారుడి దాడిలో మరణించిన యువ నర్సింగ్ విద్యార్థి కుటుంబాన్ని అమెరికా ప్రథమ మహిళ మెలానియా ఆహ్వానించారు.

## పవన్ కు వచ్చిన మెజారిటీ ఎంత, జగన్ కు వచ్చిన మెజారిటీ ఎంత?: నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

దీనిపై లోకేశ్ మాట్లాడుతూ... డిప్యూటీ సీఎంపై జగన్ వి దిగజారుడు మాటలని విమర్శించారు. అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని అన్నారు. అసలు పవన్ కు వచ్చిన మెజారిటీ ఎంత, జగన్ కు వచ్చిన మెజారిటీ ఎంత? అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నా, అధికారం కోల్పోయినా జగన్ ప్రజలకు దూరంగానే ఉన్నారని లోకేశ్ విమర్శించారు. పరదాల ప్రభుత్వం పోయాక రాష్ట్రంలో పరదాల అమ్మకాలు తగ్గాయట అని మంత్రి నారా లోకేశ్ వ్యంగ్యం ప్రదర్శించారు. ఇక, వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకూడదు అన్నది ప్రజలే నిర్ణయించారు... ఈ విషయం జగన్ కు ఎందుకు అర్థం కావట్లేదు? అని లోకేశ్ ప్రశ్నించారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా గురించి జగన్ సీఎంను కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తనను తల్లి, చెల్లి కూడా నమ్మట్లేదని జగన్ ఇంకా గ్రహించడంలేదు అని వ్యాఖ్యానించారు. 11 సీట్లు ఎందుకు వచ్చాయో జగన్ ఓసారి ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిదని అన్నారు.ద

## యూఎస్ సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌గా 13 ఏళ్ల బాలుడు.. ప్రకటించిన ట్రంప్

మొదటి పేజి తరువాయి

చేపట్టిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో ట్రంప్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన కీలక ప్రకటన చేశారు. యూఎస్ సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌గా క్యాన్సర్‌తో పోరాడి మహమ్మారిని జయించిన 13 ఏళ్ల బాలుడు డీజే డేనియల్ ని నియమిస్తున్నట్లు ప్రకటించారు. ట్రంప్ ప్రకటనతో సీక్రెట్ సర్వీస్ డైరెక్టర్ కరన్.. గ్యాలరీలో కూర్చొని ఉన్న బాలుడి దగ్గరకు వెళ్లి అధికారిక ఐడీ కార్డును అతడికి అందజేశారు. ఆ సమయంలో సభలో డెమోక్రాట్లతో పాటు రిపబ్లికన్లు కూడా ఉండగా.. అంతా కలిసి చప్పట్లు కొట్టారు. అరుదైన గౌరవం దక్కించుకున్న ఆ బాలుడికి అభినందనలు తెలిపారు. తన ప్రసంగంలో ఆ బాలుడి గురించి ట్రంప్ అందరికీ పరిచయం చేశారు. డీజే డేనియల్ వయసు ప్రస్తుతం 13 ఏళ్లు. అతడికి 7 ఏళ్ల వయసు ఉండగా అనారోగ్య సమస్యలు వచ్చాయి. దీంతో బాలుడి తల్లిదండ్రులు ఆస్పత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు అతడికి అరుదైన క్యాన్సర్ సోకినట్లు గుర్తించారు. అంతేకాకుండా 5 నెలల కంటే ఎక్కువగా బతకడని కూడా చెప్పారు. అలా వైద్యులు చెప్పడంతో వారు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. తీవ్రమైన దుఃఖంతోనే డేనియల్‌ను కాపాడుకునేందుకు అతడి తల్లిదండ్రులు విపరీతంగా కష్టపడ్డారు. గత ఆరేళ్లుగా అతడికి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. చివరికి ఆ బాలుడు మహమ్మారిని జయించినట్లు ట్రంప్ వివరించారు. అందుకే ఇప్పుడు అతడికి ఈ గొప్ప గౌరవం ఇస్తున్నట్లు చెప్పారు.

## రాబోయే 25 ఏళ్లలో అతిపెద్ద ముస్లిం దేశంగా భారత్!

మొదటి పేజి తరువాయి

ఇక ప్యూ రీసెర్చ్ నివేదిక ప్రకారం, 2050 నాటికి భారత్ లో ముస్లిం జనాభా గణనీయంగా పెరుగుతుందని.. ఇండోనేషియాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద ముస్లిం దేశంగా భారత్ మారబోతుందని అభిప్రాయపడింది. రాబోయే 25 సంవత్సరాలలో హిందూ జనాభా పెరుగుతూనే ఉండటంతో భారతదేశం హిందూ మతానికి బలమైన కోటగా ఉంటుందని కూడా నివేదిక పేర్కొంది. కాగా ఇప్పటికే క్రైస్తవ, ఇస్లాం మతాల వారు ఎక్కువగా యూరప్, అమెరికా, ఆసియా, ఆఫ్రికా వంటి ఖండాలలో బలమైన ఉనికిని కలిగి ఉన్నారు. మరోవైపు హిందూ మతాల వారు ప్రధానంగా భారత్ లోనే ఉన్నారు. నేపాల్లో సనాతన ధర్మాన్ని అనుసరించే వ్యక్తులున్నారు. వీరితో పాటు ఇతర దేశాలలో హిందూ జనాభా చాలా తక్కువగా ఉంది. ప్యూ రీసెర్చ్ సెంటర్ తన నివేదికలో ప్రపంచ మత ప్రొఫైల్ నిరంతరం మారుతూ ఉంటుందని హైలైట్ చేసింది. ఆ నివేదిక ప్రకారం రాబోయే దశాబ్దాలలో క్రైస్తవ మతం అత్యంత విస్తృతంగా అనుసరించే మతంగా ఉంటుందని తెలిపింది. అయితే ముస్లిం జనాభా అత్యంత వేగంగా పెరుగుతుందని.. ఇదే ఈ ధోరణి కొనసాగితే 2050 నాటికి ముస్లింల సంఖ్య క్రైస్తవుల సంఖ్యకు సమానంగా ఉంటుందని అభిప్రాయపడింది. 2050 నాటికి అమెరికాలో క్రైస్తవ జనాభా తగ్గుతుందని అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా బౌద్ధుల సంఖ్య మారకుండా ఉండే అవకాశం ఉందని పేర్కొంది.

## ఎంపీ స్థానాల పునర్విభజనపై హీరో విజయ్ ఆందోళన



న్యూఢిల్లీ : లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వానికి, పలు రాష్ట్రాల్లోని పార్టీలకు మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. ఇదే అంశంపై తమిళ స్టార్ హీరో, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ స్పందిస్తూ.... పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్ లో ప్రాతినిధ్యం తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్విభజనపై ఆయా రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలని అన్నారు. జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన చేస్తే... పార్లమెంట్ లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోతుందని విజయ్ అన్నారు. దీన్ని ఎంతమాత్రం అంగీకరించబోమని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలన్నీ గత 50 ఏళ్లుగా జనాభా పెరుగుదలను నియంత్రించాయని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ స్థానాలు తగ్గినా... యూపీ, బీహార్ వంటి రాష్ట్రాల్లో స్థానాలు పెరిగినా సహించేది లేదని హెచ్చరించారు. అన్ని పార్టీలతో కలిసి దీనిపై పోరాడతామని చెప్పారు.

# జగన్ గతాన్ని మరిచిపోయారు అధ్యక్షా

మొదటి పేజి తరువాయి



ఆయనకు ప్రధాన ప్రతిపక్ష నేత హోదా ఇచ్చేందుకు రూల్స్ ఒప్పుకోవడం లేదని.. ప్రజలు ఇవ్వనప్పుడు తాను ఇవ్వడం సమంజసం కాదని స్పీకర్ అయ్యన్న తన రూలింగ్ పత్రంలో పేర్కొన్నారు.దీనిపై మంత్రి నారా లోకేష్, మంత్రి నాదెండ్ల మనోహర్ సహా పలువురు మాట్లాడారు. తొలుత మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. జగన్ గతాన్ని మరిచిపోయారని అన్నారు. గతంలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబును ఇదే సభలో అవమానించారని తెలిపారు. ఆయనకు 23 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని.. ఐదారుగురు సభ్యులను తాము లాగేస్తే.. ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా ఉండదని జగన్ నిండు సభలోనే చెప్పారని గుర్తు చేశారు.అంటే.. అసెంబ్లీ రూల్స్ గురించి.. జగన్‌కు తెలుసునని.. 10 శాతం మంది అభ్యర్థులు ఉంటేనే ఏ పార్టీకైనా.. ప్రధాన ప్రతిపక్ష నేత హోదా దక్కుతుందని.. ఈ విషయం తెలిసి కూడా..జగన్ ఇప్పుడు యాగీ చేస్తున్నారని మండిపడ్డారు. ముందుగా.. జగన్ తన బాధ్యతను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. 11 మందిని గెలిపించిన ప్రజల తరఫున మాట్లాడేందుకు.. సభకు రాకుండా.. తనకు ప్రతిపక్ష హోదా కోసం.. మారాం చేయడం.. చిన్నపిల్లలను తలపిస్తోందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోని శాసనసభలూ పార్లమెంట్ సంప్రదాయాలనే అనుసరిస్తాయని మంత్రి నారా లోకేష్ చెప్పారు. ప్రజాతీర్పును గౌరవించి వారి కోసం పోరాడాల్సిన బాధ్యత పార్టీలదేనని హితవు పలికారు.ఇక, జనసేన నాయకుడు, మంత్రి మనోహర్ మాట్లాడుతూ.. తనకు దక్కని దాని కోసం.. జగన్ ప్రయత్ని స్తున్నారని అన్నారు. ఆయన ఆశలు ఇప్పట్లో తీరవని.. వచ్చే ఎన్నికల్లో ప్రయత్నిస్తే.. అప్పుడేమైనా ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కుతుందేమో చూడాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రజలు గౌరవం ఇవ్వకుండా ఛీ కొట్టినప్పుడు హోదా ఇవ్వాలని ఎలా కోరుకుంటారని నిలదీశారు. దేశంలో జగన్ లాంటి నాయకుడు ఎవరూ ఉండరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష బాధ్యత నెరవేర్చకుండా ప్రతిపక్ష నేత హోదా కావాలని కోరుతున్నారని ఎద్దేవా చేశారు. బుధవారం అసెంబ్లీ ప్రారంభం కాగానే స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పీకర్ ప్రారంభోపన్యాసం చేశారు. ఆ సందర్భంగా జగన్ కోరుతున్న ప్రతిపక్ష హోదాపై దుమ్మెత్తిపోశారు. ఆ తర్వాత మాట్లాడిన మంత్రి నారా లోకేశ్ సైతం వైసీపీ శాసనసభాపక్ష నేత జగన్మోహన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీకి రాకుండా వైసీపీ ఎమ్మెల్యేలు ప్రతిపక్ష హోదా కోరుతుండటంపై ప్రభుత్వం సీరియస్ అవుతోంది. స్పీకర్ అయ్యన్నపాత్రుడితో పాటు మంత్రులు లోకేశ్, నాదెండ్ల మనోహర్ తదితరులు ఈ రోజు అసెంబ్లీలో వైసీపీని టార్గెట్ చేశారు. ప్రతిపక్ష బాధ్యత నెరవేర్చకుండా మాజీ సీఎం జగన్ ప్రతిపక్ష హోదా అడుగుతున్నారని మంత్రి లోకేశ్ మండిపడ్డారు. సభలో గవర్నరును అవమానించడం అత్యంత దారుణమని అభివర్ణించారు. పార్లమెంటు సంప్రదాయలను అనుసరించి జగన్ కు ప్రతిపక్ష హోదా ఇవ్వలేకపోతున్నామని చెప్పారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదన్న విషయం ఆ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి తెలుసన్నారు. సెక్షన్ 121 సి ప్రకారం ఏదైనా సభలో సభ్యుల సంఖ్యలో పదో వంతు ప్రతిపక్షానికి ఉండాలని లోక్ సభలో రూలింగ్ ఉందని లోకేశ్ గుర్తు చేశారు. గతంలో టీడీపీకి ఉన్న 23 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురిని లాగేస్తే చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా కూడా ఉండదంటూ గతంలో సీఎంగా పనిచేసిన జగన్ చేసిన వ్యాఖ్యలను మంత్రి లోకేశ్ సభలో గుర్తు చేశారు. ఇప్పుడు స్పీకర్ పై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ సభ గౌరవాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజా తీర్పును గౌరవించి వారి కోసం పోరాడాల్సిన బాధ్యత పార్టీలదేనని మంత్రి లోకేశ్ చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ భద్రత జగన్ కు కల్పిస్తున్నామన్నారు. ఉపముఖ్యమంత్రికి జడ్ కేటగిరి భద్రత ఉంటే మాజీ సీఎం జగన్ కు జడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పిస్తున్నట్లు వివరించారు. మరోవైపు జగన్ తనకు లేని అధికారాన్ని కోరుకుంటున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ ధ్వజమెత్తారు. ప్రజలు ఛీ కొడితే హోదా ఇవ్వాలని ఎలా కోరుకుంటారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ప్రచార మాధ్యమాల్లో చేస్తున్న దుష్ప్రచారంపై సభా హక్కుల సంఘానికి నివేదించాలని జనసేన తరుపున కోరుతున్నట్లు చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీ దగాకోరు నైజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు

మొదటి పేజి తరువాయి




అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బ్యాంకులో తనఖా పెట్టిన భూములనే వేలం వేసి అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనం అన్నారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగపల్లి మండలం కంచ గచ్చిబౌలి పరిధిలో ఉన్న ఈ 400 ఎకరాల భూములను అమ్మడం లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్, ఊసరవెల్లి కంటే వేగంగా మాట మార్చారని కేటీఆర్ మండిపడ్డారు. అసెంబ్లీని మోసం చేసిన రేవంత్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా, మూసీ కూల్చివేతల వంటి తలాతోకలేని విధానాలతో రాష్ట్ర ఆదాయం తగ్గి ప్రభుత్వ భూములను అమ్ముకుంటే కాని ఆదాయం సమకూర్చుకోలేని స్థాయికి రేవంత్ సర్కార్ దిగజారిందన్నారు.

అప్పులతో ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం..

తమ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులతో ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతులు, పేదలను ఆదుకున్నామని కేటీఆర్ చెప్పారు. 70 లక్షల రైతులకు రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు, రూ.28 వేల కోట్ల రుణమాఫీ, రూ.6 వేల కోట్లతో రైతు బీమా, లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని తమ ప్రభుత్వం అందించిందన్నారు. అలాగే, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్ వంటి సాగునీటి ప్రాజెక్టులు, 45 వేల చెరువుల పునరుద్ధరణ, 45 లక్షల మందికి ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్ కాలేజీలను ప్రారంభించామన్నారు కేటీఆర్.

కేవలం 15 నెలల పాలనలోనే లక్షా 65 వేల కోట్ల పైచిలుకు అప్పు..

బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేస్తోందని గతంలో అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి అయిన మరుక్షణం నుంచి అప్పు చేయడాన్నే పరమావధిగా పెట్టుకున్నారని కేటీఆర్ విమర్శించారు. కేవలం 15 నెలల పాలనలోనే లక్షా 65 వేల కోట్ల పైచిలుకు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పైసలతో తెలంగాణ ప్రజలకు చేసిన ఒక్క మంచి పనినైనా చూపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ఎగ్గొట్టి, విద్యుత్ కోతలు విధించి, గురుకులాలను నిర్వీర్యం చేసి, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను పడావు పెట్టి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవగాహన రాహిత్యంతో శ్రీశైలం సొరంగాన్ని కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం రేవంత్‌ది అని మండిపడ్డారు.

లక్షల కోట్ల అప్పు చేసినా కూడా తట్టెడు మట్టి తీసింది లేదు..

లక్షల కోట్ల అప్పు చేసినా కూడా తట్టెడు మట్టి తీసింది లేదు. ఒక్క పథకం అమలు చేసింది లేదన్నారు. గల్లీలో గాలిమాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, ఢిల్లీకి మాత్రం ధనం మూటలు మోయడాన్నే జీవిత లక్ష్యంగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పాలనలో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిన తెలంగాణ ప్రగతిని కేవలం 15 నెలల కాలంలోనే తిరోగమనం బాట పట్టించిన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ అని కేటీఆర్ మండిపడ్డారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు వేసి.. నేడు అందినకాడికి అప్పులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దగాకోరు నైజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు.

## వారిపై సభా హక్కుల కమిటీకి ఫిర్యాదు చేయాలి: స్పీకర్ ను కోరిన మంత్రి నాదెండ్ల

అమరావతి : ఓ పార్టీ సభ్యులు అసెంబ్లీ హుందాతనాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. ఆ పార్టీ సభ్యుల ప్రవర్తనపై సభా హక్కుల కమిటీకి స్పీకర్ ఫిర్యాదు చేయాలని కోరారు. సభా హక్కులను విస్మరించి, ప్రజలను తప్పుదారి పట్టించేలా దుష్ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నానని నాదెండ్ల మనోహర్ ఓ ప్రకటనలో తెలిపారు. సభా హక్కుల కమిటీకి ఈ అంశాన్ని రిఫర్ చేయాలని ఆయన స్పీకర్ ను కోరారు. "సభా హుందాతనాన్ని కాపాడే బాధ్యత సభ్యులందరిపైనా ఉంది. ఓ పార్టీ సభా నియమాలను దుర్వినియోగం చేస్తూ నిరాధార ఆరోపణలు చేస్తోంది. సభాపతి తీసుకున్న నిర్ణయం (రూలింగ్) పూర్తిగా సమంజసమైంది. సభా హక్కుల కమిటీ దీనిపై లోతుగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రాభివృద్ధికి ఆ పార్టీ కూడా సహకరించాలి, లేకపోతే ప్రజలే వారిని తిరస్కరిస్తారని హెచ్చరిస్తున్నాం. రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక విధ్వంసం నుండి బయటికి వచ్చి ఆంధ్రప్రదేశ్ ను మరోసారి అభివృద్ధి పథంలో నడిపించాలంటే అందరం కలిసికట్టుగా పనిచేయాలి" అని పేర్కొన్నారు.

## బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ: జగన్

మొదటి పేజి తరువాయి



తాడేపల్లిలోని తమ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ... అసెంబ్లీలో ప్రతిపక్షం మాటలు వినే పరిస్థితి లేదన్నారు. అందుకే మీడియా ముందుకు వచ్చామని తెలిపారు. "చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టింది. ఇప్పటివరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లలోనూ మోసం తప్ప ఏమీ లేదు. దత్తపుత్రుడితో కలిసి మేనిఫెస్టో విడుదల చేశారు. మేనిఫెస్టో హామీలపై అడిగితే వారి నుంచి సమాధానం రావడం లేదు. ఎన్నికలప్పుడు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ ఊదరగొట్టారు. ప్రతి ఇంటికి బాండ్లు కూడా పంచారు. ఇప్పటివరకు చంద్రబాబు ఇచ్చింది మాత్రం బోడి సున్నా" అని జగన్ ఆరోపించారు. అలాగే 20 లక్షల ఉద్యోగాలు, రూ. 3 వేల నిరుద్యోగ భృతి అన్నారని, రెండు బడ్జెట్‌లలోనూ నిధులు కేటాయించలేదని విమర్శించారు. ఆత్మస్తుతి-పరనింద అన్నట్లుగా కూటమి వార్షిక బడ్జెట్ ప్రసంగం ఉందన్నారు. 4 లక్షల మందికి ఉపాధి కల్పించామని గవర్నర్ ప్రసంగంలో అబద్ధాలు చెప్పించారని మండిపడ్డారు. ఇక తమ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే 1.30 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని, 2.66 లక్షల మంది వాలంటీర్లను నియమించామని జగన్ తెలిపారు. అలాగే ఏపీసీఓఎస్ ద్వారా 96,000 మందికి ఉద్యోగాలు కల్పించామని, ఆర్టీసీ విలీనం ద్వారా 58,000 మంది ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మొత్తం 6.31 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జాబ్స్ ఇచ్చామని మాజీ సీఎం వివరించారు.

## ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా?: వైసీపీపై షర్మిల ఫైర్

అమరావతి : పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసే కుట్రలో చంద్రబాబు భాగస్వామి అయితే... కర్త, కర్మ, క్రియ జగనే అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదని స్పష్టం చేశారు. ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా? ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు కుదించే ప్రతిపాదనకు ఒప్పుకున్నది మీరు కాదా? అని నిలదీశారు. నాడు ప్రధానమంత్రికి రాసిన లేఖల్లోనూ 41.15 మీటర్లకు నిధులు విడుదల చేయాలని కోరింది మీరు కాదా? అని ప్రశ్నించారు. మరోవైపు, పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కూటమి ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్ధాలు చెబుతూ, మసి పూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. 41.15 మీటర్ల ఎత్తు... రూ.30,436 కోట్ల బడ్జెట్ అంచనాలకు కేంద్రం ఆమోద ముద్ర వేస్తే.... 45.72 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టు కడతామని అసెంబ్లీ వేదికగా కూటమి ప్రభుత్వం చెబుతున్నవి అవాస్తవాలు కాదా? అని షర్మిల ప్రశ్నించారు. ఎత్తు తగ్గింపు విషయం అవాస్తవం అయితే దానిపై కేంద్రంతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు.

## జగన్ వర్సెస ?పవన్.. ఏపీలో పొలిటికల్? హీట్?

మొదటి పేజి తరువాయి



పవన్? కల్యాణ్?పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. పవన్ కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ అంటూ ఎద్దేవా చేశారు. పవన్ జీవిత కాలంలో ఇప్పుడు ఎమ్మెల్యే అయ్యారని అన్నారు. అసెంబ్లీలో రెండే పక్షాలు ఉంటాయి, ప్రతిపక్షాన్ని గుర్తించకపోతే ఎలా అని ప్రశ్నించారు. సభలో ఇంతమంది సభ్యులు ఉంటేనే ప్రతిపక్ష హోదా ఉంటుందని ఎక్కడా రూల్ లేదన్నారు. చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా నేనే ఇచ్చానన్నారు. ఎంతసేపైనా మాట్లాడమని చంద్రబాబుకు మైక్ ఇచ్చానని గుర్తు చేశారు. అసెంబ్లీ సమావేశాల తొలిరోజు గవర్నర్?ప్రసంగం అనంతరం.. పవన్?కల్యాణ్ %?మీడియా పాయింట్?లో కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఐదేళ్లలో మీకు ప్రతిపక్ష హోదా రాదంటూ జగన్?ను ఉద్దేశించి తేల్చి చెప్పారు. ప్రతిపక్ష హోదా కావాలంటూ పట్టుపట్టడం మాని అసెంబ్లీకి వచ్చి తమ సమస్యలు వినిపించాలని ఆయన సూచించారు. పైగా ప్రతిపక్ష హోదా అడిగితే ఇచ్చేది కాదన్నారు. ప్రజలే ఆ హోదా జగన్‌కు ఇవ్వలేదని గుర్తు చేశారు. జనసేన కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా ప్రతిపక్ష హోదా వచ్చేదన్నారు. ప్రతిపక్ష హోదా కావాలంటే జగన్? జర్మనీకి వెళ్లవచ్చని సూచించారు. ఇదే విషయాన్ని ఈ రోజు విలేకరులు.. జగన్?వద్ద ప్రశ్నించగా ఆయన పవన్?పై విమర్శలు చేశారు. అయితే వైసీపీ అధినేత జగన్?ఎప్పుడూ తన విమర్శనాస్త్రాలు చంద్రబాబు , ఆయన కుమారుడు లోకేశ్ పైనే ఎక్కుపెడుతుంటాడు. కారణాలేవైనా పవన్?పై డైరెక్టుగా వ్యాఖ్యలు చేయడం తక్కువే. అయితే ఈ సారి ఆయన పవన్?ను కార్పొరేటర్?కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ అని అనడం జనసైనికుల్లో కాక రేపుతోంది. మాజీ సీఎం జగన్?వ్యాఖ్యలపై జనసైనికులు మండిపడుతున్నారు. జగన్?క్రిమినల్?కి ఎక్కువ.. ప్రతిపక్ష నేతకు తక్కువ అంటూ సోషల్?మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ప్రజలు నీకు ఈ హోదా ఇవ్వలేదని తమ నాయకుడు పవన్? అంటే నీకు ఎందుకంత ఏడుపని ప్రశ్నిస్తున్నారు. నాలుగు గోడల మధ్య కూర్చుని ప్రెస్?మీట్లు పెట్టడం కాదని సూచిస్తున్నారు. మొత్తం మీద జగన్?ప్రతిపక్ష హోదా అంశం.. పొలిటికల్?హీట్? ను పెంచింది.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## నిరుపేద కుటుంబాలకు హామీ ఇచ్చి నెరవేర్చని ఎమ్మెల్యే

పేద కుటుంబాలకు అన్యాయం జరిగితే ఊరుకోబోమని హెచ్చరిస్తున్న

సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ నాయకులు పండూరి వీరబాబు



దమ్మపేట: ( జనం రిపోర్టర్ ) : దమ్మపేట మండలం, దమ్మపేట గ్రామంలో ,సిపిఐ ( ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాస్ లైన్ నాయకులు పందురు వీరబాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పై అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అన్న , ఏసీ లగ్జరీ కార్లలో తిరగడమేనా లేక ప్రజలకు మంచి చేసేది ఏమైనా ఉందా అని ప్రశ్నిస్తున్నారు. మీరు అధికారం ఉంది కదా అని దానిని దుర్వినియోగపరచకండి. ప్రజలు మీ మీద ఎన్నో ఆశలతో మిమ్మల్ని గెలిపించారు, కానీ మీరు ప్రజల ఆశలు ఏ ఒక్కటి తీర్చలేక పోతున్నారు. పేద కుటుంబాలు నిలువునా నీడ లేక గుడిసెలు వేసుకున్న స్థలాలలో, మీ అధికారం చూపించి ప్రజల మీద ఏ మాత్రం జాలి లేకుండా పీకించారు. ఇది ఏమిటి అని ప్రశ్నించే వారిని ముందస్తుగా అరెస్టులు చేయించడం ఇది సబబు కాదు. అయ్యా అంటూ పేద కుటుంబాలు వారి గోడును మీ మీకు విన్నవించుకోవాలని, మీ క్యాంపస్ కు వస్తే వారికి మీ ప్రగల్పాలు చెప్పారు, ఈ ప్రభుత్వం గురించి గొప్పగా చెప్పారు కానీ మీరు చేసిన పని ఏంటి మాకు న్యాయం ఎక్కడ జరిగిందని నిలదీస్తున్నారు. మీ దగ్గరికి వచ్చిన కుటుంబాలకు నేను మీకు అండగా ఉంటా, మీకు ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అని , లేని పక్షాన నన్ను రోడ్డుమీద నిలబెట్టి అడగండి అన్నారు. కానీ మీ దగ్గర నుంచి ఇంతవరకు ఏ అధికారి వచ్చిన దాఖలు లేవు. మీరు శుభకార్యాలకు, రిబ్బన్ కటింగ్లకు, వెళ్లడం కాదు ,పేదవాళ్ల జీవన విధానం ఎలా ఉంటుంది, వాళ్ల పరిస్థితిలు ఏంటి, అని తెలుసుకుని వాళ్లకు మంచి చేయండి, వాళ్లు తిరిగి మళ్లీ మిమ్మల్ని గెలిపిస్తారని మాట్లాడుతూ, సిపిఐ (ఏం ఎల్) మాస్ లైన్ సీనియర్ నాయకులు ఐదుసార్లు ఇల్లందు ఎమ్మెల్యేగా గెలిచి, ఎంతో మంది పేద ప్రజలకు అండగా ఉంటూ, తన జీవన విధాన శైలి నిరాడంబరంగా జీవిస్తున్న నాయకులు, గుమ్మడి నరసయ్యకు (అన్న) మీరు రేవంత్ సర్కారు అపాయింట్మెంట్ ఇవ్వకపోగా రోడ్డు మీద నిలబెట్టారు, మీరు నాయకులను గౌరవించక పోయిన వయసుకైనా గౌరవం ఇవ్వాలి కదా , ఇటువంటి ప్రభుత్వాన్ని ఎమ్మెల్యేలను ప్రజలు ఎలా నమ్ముతారు, స్థానిక ఓట్ల కోసం ఎలా వెళ్లి అడగగలరని ధ్వజమెత్తారు. ఇటువంటి ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విధి విధానాలు మార్చుకోవాలని లేని పక్షాన మా పోరాటాలు ఆగవని హెచ్చరిస్తున్నారు. ఈ సమావేశంలో, రొక్కాల అనిల్ కుమార్, జగదీష్, నాగరాజు, నాగమణి, మాధవి, పవిత్ర, రాణి, పాల్గొన్నారు.

## ఇష్టపడి చదవాలి.. కష్టపడి ఎదగాలి..ఎమ్మెల్యే జారె



దమ్మపేట, ( జనం రిపోర్టర్ ) : గండుగులపల్లి ప్రభుత్వ ఏకలవ్య ఈఎంఆర్ఎస్ స్కూల్ విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు, ఫైల్స్, పెన్నులు పుస్తకాలు వాటర్ బాటిల్స్ అందజేత ప్రభుత్వ గురుకులల్లో ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యనభ్యసిస్తున్న పదోవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినీలు ఈ ఆధునిక సమాజంలో మహిళలు అబలలు కాదు,సబలలు అనిపించుకోవడానికి ఇప్పటి నుండే చదవుపై మమకారంతో ఇష్టపడి చదవాలని, కష్టపడి పైకి ఎదగాలని ఎమ్మెల్యే జారే విద్యార్థులకు పిలుపునిచ్చారు ఈరోజు నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకి ప్రశాంతంగా, మానసికంగా, నిశ్చలంగా ఉండి, ఇష్టంతో చదవాలని విద్యార్థులను ఉద్దేశించి విలువైన సూచనలు చేసారు. పరీక్షలు అనగానే ఆందోళన అయోమయానికి గురి కాకుడదని సంవత్సర కాలంగా చదివిన పాఠ్యాంశాలను మదిలో నెమరువేసుకుని దృఢ సంకల్పంతో పరీక్షలకు హాజరుకావాలన్నారు ఉన్నత లక్ష్యాలు సాధించిజీవితంలో స్థిరపడి తల్లిదండ్రుల కష్టానికి ఫలితంగా విద్యనేర్పిన గురువుల పేరు నిలిపే విధంగా విజయాలను సాధించాలన్నారు అనంతరం మనము మన కుటుంబం అనే భావనతోనే ఉండకుండ పుట్టి పెరిగిన గ్రామాన్ని విద్యనేర్చిన విద్యాలయాలకు చేయుత నివ్వాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు పరీక్ష రాయబోతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

### ఆర్. డి.వో గ్లోరియా జిల్లా స్థాయి ప్రప్రథమంగా నిలిచారు.



బాపట్ల జిల్లా : ( జనం రిపోర్టర్ ) : కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి ఆధ్వర్యంలో బాపట్ల డివిజన్ ఆర్. డి.వో గ్లోరియా రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నందు 24 మంది ప్యాట్రన్ సభ్యులను చేర్పించి , జిల్లా స్థాయి ప్రప్రథమంగా నిలిచారు. రు.6,02,400/- (ఆరు లక్షల రెండు వేల నాలుగు వందలు) కలెక్టర్ జె వెంకట మురళి చేతులమీదుగా రెడ్ క్రాస్ ఛైర్మన్ నారాయణ భట్టు కు అందించారు. గ్లోరియా ను కలెక్టర్ అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి టి.ప్రసాద రెడ్డి, పాల్గొన్నారు.

## భూకబ్జా మాఫియాలను

## కూకటి వేళ్లతో పెకిలిస్తేనే ప్రభుత్వ భూములకు రక్షణ

### ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి యం.డి.కుతూబ్

### భూకబ్జా దారులను రాజకీయ పార్టీల నుండి బహిష్కరించాలి

### దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఏ రవీందర్

### ఏడో రోజుకు చేరిన సిపిఐ నిరవధిక ఆందోళన.



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : భూ కబ్జాల మాఫియాలను కూకటి వేళ్ళతో పెకిలిస్తేనే ప్రభుత్వ ఆస్తులకు,భూములకు రక్షణ ఉంటుందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి.కుతూబ్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఏ. రవీందర్ అన్నారు. ఆత్మకూరు పట్టణంలో అక్రమ కట్టడాలను తక్షణమే నిలిపివేయాలని, రోడ్డును కబ్జా పెట్టిన మాజీ ఎంపీపీ బంగారు శీను పై చర్యలు తీసుకోవాలని,అక్రమార్థులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కొనసాగుతున్న సిపిఐ నిరవధిక ఆందోళన బుధవారానికి ఏడవ రోజుకు చేరింది.సిపిఐ నిరవధిక నిరసన శిబిరంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి యం.డి.కుతూబ్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఏ. రవీందర్ మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలోని అత్యంత విలువైన ప్రభుత్వ భూములు ప్రభుత్వ ఆస్తులపై రాజకీయాల మాజీ తాజా ప్రజాప్రతినిధుల ముసుగులో అధికారులతో చీకటి ఒప్పందాలతో తప్పుడు పద్ధతుల్లో కబ్జాలు, అక్రమ రిజిస్ట్రేషన్లు సృష్టిస్తూ రాజకీయ పదవులకే మచ్చ తెస్తున్నారని అన్నారు.ఇలాంటి రాజకీయ నాయకులపై ఆయా పార్టీల అధినేతలు పార్టీల నుండి బహిష్కరిస్తేనే ప్రజలకు రాజకీయాలపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి రోడ్డును ఆక్రమిస్తున్న మున్సిపల్ కమిషనర్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రత్యక్షంగా పరోక్షంగా కబ్జాదారులకే సహకరించడం అత్యంత బాధాకరమని అన్నారు. ఎక్కడైనా పొరపాటున పేదలు ఫీటు జాగా జరిగి కడితేనే పారలు సలికేలు తట్టలు పనిముట్లు లాక్కొని నానా ఇబ్బందులకు గురిచేసే అధికారులు ఇప్పుడు ఎవరి కాసుల కౌగిలిలో సేద తీరుతున్నారని వ్యంగ్యంగా విమర్శించారు. అక్రమ కట్టడాలు ఆపే వరకు అక్రమార్కులపై చర్యలు తీసుకునే వరకు ఆందోళన విరమించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు మోష,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి నాయకులు రామచంద్రి, సౌలు, తిరుపతి,దుర్గన్న, హనుమంతు, వినోద్, నారాయణ, సుభాన్, పెంటప్ప, రాములు, ఆదాం, చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

## అమరచింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ మేళా

ఆకట్టుకున్న విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శనలు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు సైన్స్ మేళా గణితమేళా ను నిర్వహించారు. సైన్స్ మేళాను ఎంఈఓ భాస్కర్ సింగ్ ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఎంఈఓ తిలకించారు. విద్యార్థుల ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాలలో వృక్షశాస్త్రం జంతుశాస్త్రం నాడీ కణ నిర్మాణం వివిధ రకాల జీవుల జీవన విధానాన్ని ఇందులో ప్రదర్శించారు. మానవుని లోని వివిధ వ్యవస్థల పని చేయు విధానాన్ని ప్రాక్టికల్ గా చూపించారు. పనికిరాని వస్తువులను ఎలా ఉపయోగించాలి దానిపైన విద్యార్థులు



డెమో నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆటోమేటిక్ వాటర్ డిస్పెన్సర్ యాంటి తెఫ్ట్ అలారం హైడ్రాలిక్ లిఫ్ట్ భారీ శబ్దం చేసే గన్ను న్యూటన్ గమన నియమాలు గణిత సూత్రాలు సోలార్ సౌర విద్యుత్ బోర్నోలి సూత్రం వ్యర్థాలు వాటితో కంపోస్టు ఎరువులు వంటివి పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో దాగివున్న శాస్త్ర వైజ్ఞానిక సాంకేతికతను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు చేసిన కృషిని ఎంఈఓ భాస్కర్స్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం కరుణాకర్, వేణాచారి,చంద్రశేఖర్, సున్ ద్రుత, శ్రీనివాస్, వరలక్ష్మి, బాలరాజు, వెంకట కృష్ణయ్య, అనురాధ, అగ్రిప్ప, పరమేశ్వర్, వైధూర్య, కవిత, కల్పన, మంజులత, సునీత పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల నిత్యముగా మౌర్య శ్రీ, కలెక్టర్గా అనిత డీఈవోగా శిరీష ఎంఈఓ గా అలేఖ్య వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా ప్రశాంతి చంద్రిక సంధ్య వైష్ణవి ఆఫ్రిన్ నందిని అఖిల మౌనిక విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా పాఠాల బోధించడం తమకు ఎంతో అనుభూతినిచ్చిందని అన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పేటప్పుడు ఎంతో కష్టాలు పడతారని అది ఇప్పుడు తమకు తెలిసి వచ్చిందని అన్నారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన చంద్రిక ఐశ్యులకు ప్రసన్న ద్వితీయ బహుమతులను హెచ్ఎం కరుణాకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆడమ్, శ్రీనివాసు, శారద, విమల, చంద్రకళ, శశికళ, రామేశ్వరి పాల్గొన్నారు.

## రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.



నరసాపురం, ( జనం రిపోర్టర్ ) : రైతులు తాము సాగు చేసే వరి, ఉద్యానవన,ఆక్వా పంటలకు సంబందించి ప్రతీ రైతు విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ ఏ డిఎ అనిల్ కుమారి తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అగ్రి ఫార్మర్ స్టాక్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకున్న రైతులకు మాత్రమే యునిక్ ఐడి నంబరు వస్తుందని తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పిఎం కిసాన్.అన్నదాత సుఖీభవ వంటి ప్రతీప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి భూమి వివరాలు తెలియపరిస్తే ఓటిపి ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అనిల్ కుమారి సూచించారు.

## ఐరేని యదగిరి గౌడ్ మృతి కి సంతాపం తెలుపుతూ ఆటోల బంద్ కు పిలుపు...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 05. రామగుండం కార్పొరేషన్ లో మొట్టమొదటి గా ఆటో ను గోదావరిఖని కి పరిచయం చేసిన ఐరేని యాదగిరి గౌడ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ఒక ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ, మంగళవారం రోజున తుదిశ్వాస విడిచారని యాదగిరి గౌడ్ కుటుంబ సభ్యులు తెలిపారు. యాదగిరి గౌడ్ మరణ వార్త తెలుసుకున్న రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ యాదగిరి కి సంఘీభావం తెలుపుతు, బుధవారం రోజున ఆటో లకు బంద్ పిలుపునిచ్చారు. ఆటో యూనియన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ.. రామగుండం పరిశ్రమమిక ప్రాంతంలో మొట్ట మొదటిగా ఆటో ను పరిచయం చేసి అనేక మంది యువకులకు ఉపాధి చూపారని మల్లేష్ గుర్తు చేశారు. యాదగిరి గౌడ్ పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని ఆ భగవంతుని వేడుకుంటున్నాను, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ తెలిపారు. బుధవారం రోజున సంతాపం దినంగా ప్రకటిస్తూ ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటలకు వరకు రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఆటో అడ్డాల డ్రైవర్లు సంఘీభావంగా, ఆటో లు బంద్ లో పాల్గొనాలని ఆయన కోరారు దయచేసి ప్రజలందరు ఈ బంద్ కు సకరించాలని మల్లేష్ కోరారు. బుధవారం నుండి జరిగే ఇంటర్ పరీక్షలకు వెళ్లే ఆటోల కు, స్కూల్ ఆటో లకు మినహాయింపు ఉంటుదని, కార్పొరేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 05. గోదావరిఖని లోని బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల, రామగుండంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను పరిశీలించి, పరీక్షలు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా



ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు, పరీక్ష అనంతరం జవాబు పత్రాలు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్ లు, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, సిసి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమం



రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : బాపట్ల జిల్లా వెనుకబడిన తరగతులు సేవ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్క రారించుకొని మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీవో ఎం ,శోభారాణి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ బిసి, ఈడబ్ల్యూఎస్, ఈ బీసీలకు సంబంధించి రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య క్షత్రియ బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు వయసు 18 నుండి 45 ఏళ్లలోపు ఉండాలన్నారు 90 రోజుల శిక్షణ అనంతరం కుట్టు మిషన్లు అందజేస్తారని తెలిపారు ఈనెల 7వ తేదీ లోపు వివరాలను సమీప సచివాలయంలో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు అర్హులైన మహిళలందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## నిజాంపట్నం సామాజిక వైద్యశాలలో నూతన అభివృద్ధి కమిటీ



( జనం రిపోర్టర్ ) : -నిజాం పట్నంలోని సామాజిక వైద్యశాలలో బుధవారం నూతనంగా ఎన్నికైన అభివృద్ధి కమిటీ సభ్యులు వైద్యశాలను పరిశీలించారు. వైద్యశాల పాత భవనాను పరిశీలించి అందులో కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున పనులను పరిశీలించారు. వైద్యశాల ప్రధాన డాక్టర్ చిన్న గురువులు మాట్లాడుతూ రానున్న రోజులలో ఈ వైద్యశాలలో పోస్ట్మార్టం ఏర్పాటు చేయనట్లు ఆయన చెప్పారు. గతంలో కంటే ఇప్పుడు వైద్యశాలలో ప్రతినిత్యం ఓపి ఎక్కువగా ఉంటుందన్నారు. కావాల్సిన డాక్టర్స్ ప్రతినిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. గర్భిణీలు, చిన్నపిల్లలకు వైద్యులు సుధూర ప్రాంతాలకు వెళ్లి వేలకు వేలు ఖర్చు చేయకుండా మన ప్రభుత్వ వైద్యశాలలో ప్రతినిత్యం డాక్టర్లు అందుబాటులో ఉండి ప్రజలకు అన్ని విధాల వైద్య సేవలు ప్రజలకు అందిస్తున్నారని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో వైద్యశాలకు రూ 50 లక్షల వ్యయంతో వైద్యశాలకు సిసి రోడ్లు, మరియు విద్యుత్ నూతన వైరింగ్, వైద్యశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. వైద్యశాలలో డాక్టర్లందరూ అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని. మరియు సిబ్బంది కూడా ఎప్పటికప్పుడు వైద్య శాలకు వచ్చే పేషెంట్లకు వారి వంతు సేవలందిస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, మరియు అభివృద్ధి కమిటీ మెంబర్లు ఇమ్రాన్ ఖాన్, దబ్బకూటి వెంకటబట్టు, నిజాంపట్నం పంచాయితీ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాంపట్నం సామాజిక వైద్యశాలలో నూతన అభివృద్ధి కమిటీ

రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : -నిజాం పట్నంలోని సామాజిక వైద్యశాలలో బుధవారం నూతనంగా ఎన్నికైన అభివృద్ధి కమిటీ సభ్యులు వైద్యశాలను పరిశీలించారు. వైద్యశాల పాత భవనాను పరిశీలించి అందులో కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున పనులను పరిశీలించారు. వైద్యశాల ప్రధాన డాక్టర్ చిన్న గురువులు మాట్లాడుతూ రానున్న రోజులలో ఈ వైద్యశాలలో పోస్ట్మాస్టం ఏర్పాటు చేయనట్లు ఆయన చెప్పారు. గతంలో కంటే ఇప్పుడు వైద్యశాలలో ప్రతినిత్యం ఓపి ఎక్కువగా ఉంటుందన్నారు. కావాల్సిన డాక్టర్స్ ప్రతినిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. గర్భిణీలు, చిన్నపిల్లలకు వైద్యులు సుధూర ప్రాంతాలకు వెళ్లి వేలకు వేలు ఖర్చు చేయకుండా మన ప్రభుత్వ వైద్యశాలలో ప్రతినిత్యం డాక్టర్లు అందుబాటులో ఉండి ప్రజలకు అన్ని విధాల వైద్య సేవలు ప్రజలకు అందిస్తున్నారని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో వైద్యశాలకు రూ 50 లక్షల వ్యయంతో వైద్యశాలకు సిసి రోడ్లు, మరియు విద్యుత్ నూతన వైరింగ్, వైద్యశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. వైద్యశాలలో డాక్టర్లందరూ అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని. మరియు సిబ్బంది కూడా ఎప్పటికప్పుడు వైద్య శాలకు వచ్చే పేషెంట్లకు వారి వంతు సేవలందిస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, మరియు అభివృద్ధి కమిటీ మెంబర్లు ఇమ్రాన్ ఖాన్, దబ్బకూటి వెంకటబట్టు, నిజాంపట్నం పంచాయితీ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రతా విభాగం ఆధ్వర్యంలో భద్రతా ర్యాలీని నిర్వహించిన ఎన్‌టిపిసి తెలంగాణ ప్లాంట్ అధికారులు...




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 05. కార్యాలయ భద్రతపై నిబద్ధత యొక్క బలమైన ప్రదర్శనలో, ఎన్‌టిపిసి రామగుండం, తెలంగాణ భద్రతా విభాగం బుధవారం భద్రతా ర్యాలీని నిర్వహించింది, ఇది తెలంగాణ ప్రధాన ద్వారం వద్ద ప్రారంభమై తెలంగాణ సేవా భవనంలో ముగిసింది. ఈ కార్యక్రమంలో హాప్ ఆర్ అండ్ టి జిఎం , ఓ అండ్ ఎమ్ తెలంగాణ జిఎం, ఆపరేషన్ తెలంగాణ హెూహర్




ఎజిఎం, భద్రత, అన్ని హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ హెూడ్స్ తో సహా కీ అధికారుల ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.ర్యాలీ హెూహర్, జిఎంలు ఎ జి ఎం భద్రత విభాగం నుండి ఉత్తేజకరమైన ప్రసంగాలతో ప్రారంభమైంది. కార్మికులలో భద్రతా గుర్తు చేస్తూ భద్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన సికె సమంత ఎడ్ ఆర్ అండ్ టి అందించిన చిరునామా ఈ సంఘటన యొక్క ముఖ్యాంశాలు నేషనల్ సేఫ్టీ డే 2025 కోసం ఇతివృత్తాన్ని వివరించారు. "వికసిట్ భారత్ కోసం భద్రత, శ్రేయస్సు కీలకమైనది అని పాల్గొన్న వారందరినీ వారి రోజువారీ కార్యకలాపాలలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వమని కోరారు.ఈ కార్యక్రమం తెలంగాణ సేవా భవనంలో ప్రతిజ్ఞ పరిపాలనతో ముగిసింది, సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్వహించడానికి సామూహిక నిబద్ధతను బలోపేతం చేసింది.ఈ ర్యాలీలో సుమారు 300 మంది కార్మికులు పాల్గొన్నారు, భద్రతా పద్ధతులకు ఏకీకృత అంకితభావాన్ని ప్రదర్శించారు.

## తప్పుడు ఆరోపణలు మానుకోవాలి : చిట్టాపూర్ సొసైటీ చైర్మన్ నేరెళ్ల మోహన్ రెడ్డి




మల్లాపూర్, ( జనం రిపోర్టర్ ) : చిట్టాపూర్ సొసైటీ పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం చిట్టాపూర్ సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డి అన్నారు. చిట్టపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిట్టపూర్ సొసైటీలో అవినీతి జరిగిందంటూ కొందరు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఉన్న పాలకవర్గ హయాంలో ఎలాంటి అవినీతి జరగలేదని తెలిపారు. గత పాలకవర్గ హయాంలో రూ.కోటి 11 లక్షల 70 వేల అవినీతి ఆరోపణలు వచ్చాయని, అప్పుడున్న అధికారులు విచారణ జరిపి వారి పై సర్ ఛార్జ్ ఆర్డర్ కూడా జారీ చేశారని అన్నారు. ప్రస్తుతం ఉన్న పాలకవర్గంలో ఎలాంటి అవినీతి జరగలేదని అన్నారు. అనవసరంగా రైతులను తప్పుదోవ పట్టించడానికి కొందరు వ్యక్తులు కావాలని బురద జల్లుతున్నారని అన్నారు. 2020 నుండి ఇప్పటి వరకు అధికారులు ఏ విచారణ జరిపినా మాకు ఎలాంటి అభ్యంతరం లేదని, ఒక వ్యవస్థ పై అనవసర ఆరోపణలు చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలక సభ్యులు పల్లం శంకర్, సుంకేట అంజి రెడ్డి, ఎలాల నారాయణరెడ్డి, గడ్డం మారుతి, బొందుగుల రాజరెడ్డి, సంపతి పెద్ద అంజన్న, గమిని రాధ పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టికాహారం అందించాలి



రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి వారి అదేశాలు మేరకు ఈ రోజు మహిళా దినోత్సవ వారోత్సవాలు లో భాగంగా బాపూజీ మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్ నందు గల మూడు అంగన్వాడీ కేంద్రముల పరిధిలోని పిల్లల తల్లితండ్రులతో ఈ సి సి ఈ డే ను నిర్వహించి వారి పిల్లల ఎత్తు, బరువు చూసి పిల్లల పోషణ స్థాయి గురుంచి అవగాహనా కల్పించటం జరిగింది. వారు తీసుకోవాల్సిన ఆహారం మరియు ఆరోగ్య స్థితి గురుంచి వివరించటం జరిగిందని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎం సుచిత్ర మున్సిపాలిటీ సూపర్వైజర్ శివ జ్యోతి అంగన్వాడీ కార్యకర్తలు

## నేడు మద్యం షాప్ కు డ్రా

రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : నగరం ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నగరం మండలంలో సబ్ కాస్ట్ గౌడ్ కులస్తులకు ఒక షాప్ కేటాయించడమైనది. గతంలో లాటరీ తీయు తేది 10-02-2025,ఉదయం 10.00 గంటలకు పి జి ఆర్ హాల్ ,కలెక్టరేట్ కంపౌండ్ ,బాపట్ల నందు జరుగును అని తెలిపారు.అది ఎలక్షన్ కోడ్ వల్ల వాయిదా వేయడం జరిగింది.ఇప్పుడు ఎలక్షన్ కోడ్ తీసివేయడం వల్ల డ్రా రేపు అనగా తేది 06-03-2025,ఉదయం 08.00 పి జి ఆర్ ఎస్ హాల్ ,కలెక్టరేట్ కంపౌండ్ ,బాపట్ల నందు జరుగును అని తెలిపారు.కావున దరఖాస్తుదారులందరూ రేపు ఉదయం 08.00 పీజీ ఆర్ఎస్ హాల్ ,కలెక్టరేట్ కంపౌండ్ ,బాపట్ల నందు హాజరుగా వుండాలని ఎస్ హెచ్ ఓ తెలిపారు.మీకు ఎటువంటి సందేహాలు ఉన్న కింద ఉన్న నెంబర్ల ను సంప్రదించగలరు.సమర్పించువారు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నగరం వివరములకు సెల్ నంబర్లు 9440902477,9490455599 సంప్రదించగలరు

## నేటి నుంచి ప్రారంభమైన శ్రమల దినాలు



రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : ఏసుప్రభువుని శిలువ వేయటానికి 40 రోజుల ముందు నుంచి క్రైస్తవులు శ్రమల దినాలను ఆచరిస్తారు అని ఏ ఈ ఎల్ సి చర్చి పాస్టర్ పుట్ట అబ్రహం అన్నారు . భస్మ బుధవారం గా క్రైస్తవులు శ్రమల దినాలను ప్రారంభిస్తారని తెలిపారు. ఆయన మరణాన్ని జ్ఞాపకం చేసుకుంటూ సిలువ వేయబడిన రోజును మంచి శుక్రవారం అని, చనిపోయి సమాధి చేయబడి మూడవ రోజున తిరిగి లేచిన రోజు ను ఈస్టర్ పండుగ జరుపుకుంటారు. శిలువ వేయడానికి 40 రోజులు ముందు నుంచి ఆచరించే దానిని శ్రమల దినాలు అంటారు. శ్రమల దినాలు పాటించే క్రైస్తవ సోదరులు మాంసాహారాలకు దూరంగా ఉంటారు. ప్రతిరోజు సాయంత్రం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయి ఆయన సిలువ మరణాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ఈ ప్రార్థనలు చేస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఈరోజు నుంచి శ్రమల దినాల ఆచరణ ప్రారంభమైంది అన్నారు సిలువ ధ్యానాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ పాపులను రక్షించేందుకే ఏసుక్రీస్తు ఈ లోకంలో కి వచ్చి సువార్తను చాటి పాపులను రక్షించేందుకు శిలువపై ప్రాణం విడిచి తన రక్తాన్ని చిందించి ఆ రక్తం ద్వారా సర్వమానవాళి పాపాలను కడిగి వేశారని ఆయన తెలియజేశారు యేసుక్రీస్తు సొంత రక్షకుడుగా అంగీకరించిన వారు బాప్తిస్మము పొందిన తరువాత క్రీస్తు రక్తంతో కడుగు పడతారని ఆయన తెలియజేశారు.

## పూటకో పార్టీ మార్చే నువ్వు రామగుండం అభివృద్ధి ప్రదాత రాజ్ ఠాగూర్ పై మాట్లాడే నైతిక హక్కు అసలుకే లేదు.....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 05.కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల సతీష్, చిట్టబోయిన రాజ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో బూడిద కమిషన్లు వస్తే నోరు విప్పని కౌశిక హరి ఈరోజు పేద ప్రజల కోసం ఫ్రీ బూడిద చేస్తే ఇంత బాధనా... పేద ప్రజల పైన ఉన్న చిత్తశుద్ధి ఇదేనా... పెద్దపల్లి జిల్లా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని,కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల సతీష్, చిట్టబోయిన రాజ్ కుమార్ యాదవ్ అన్నారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ ఎల్కల పల్లి గేటు సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ... పారిశ్రామిక ప్రాంతంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి మాట్లాడే నైతిక విలువ లేవన్నారు. ఏనాడు తన ప్రాంతానికి రాని బీఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోమన్నారు.ఇప్పటికే మా ప్రాంతానికి కోట్లాది రూపాయలతో కనీస సౌకర్యాలు కల్పిస్తున్నారని గుర్తు చేశారు. అంతేకాకుండా రామగుండం ఎన్టీపీసీ విద్యుత్తు పరిశ్రమ నుంచి సి.ఎస్.ఆర్ నిధులు కేటాయించారని అన్నారు .ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐరేని యదగిరి గౌడ్ మృతి కి సంతాపం తెలుపుతూ ఆటోల బంద్ కు పిలుపు...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 05. రామగుండం కార్పొరేషన్ లో మొట్టమొదటి గా ఆటో ను గోదావరిఖని కి పరిచయం చేసిన ఐరేని యాదగిరి గౌడ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ఒక ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ, మంగళవారం రోజున తుదిశ్వాస విడిచారని యాదగిరి గౌడ్ కుటుంబ సభ్యులు తెలిపారు. యాదగిరి గౌడ్ మరణ వార్త తెలుసుకున్న రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ యాదగిరి కి సంఘీభావం తెలుపుతు, బుధవారం రోజున ఆటో లకు బంద్ పిలుపునిచ్చారు. ఆటో యూనియన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ.. రామగుండం పరిశ్రమమిక ప్రాంతంలో మొట్ట మొదటిగా ఆటో ను పరిచయం చేసి అనేక మంది యువకులకు ఉపాధి చూపారని మల్లేష్ గుర్తు చేశారు. యాదగిరి గౌడ్ పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని ఆ భగవంతుని వేడుకుంటున్నాను, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ తెలిపారు. బుధవారం రోజున సంతాపం దినంగా ప్రకటిస్తూ ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటలకు వరకు రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఆటో అడ్డాల డ్రైవర్లు సంఘీభావంగా, ఆటో లు బంద్ లో పాల్గొనాలని ఆయన కోరారు దయచేసి ప్రజలందరు ఈ బంద్ కు సకరించాలని మల్లేష్ కోరారు. బుధవారం నుండి జరిగే ఇంటర్ పరీక్షలకు వెళ్లే ఆటోల కు, స్కూల్ ఆటో లకు మినహాయింపు ఉంటుదని, కార్పొరేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు.

## పట్టణంలో ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలి



రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : రేపల్లె పట్టణంలోని ప్రజలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ఆపివేసి పర్యావరణాన్ని కాపాడాలని మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు తెలియ జే చేశారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా బుధవారం మునిసిపల్ కార్యాలయం లో పట్టణంలోని హెూటల్స్, కిరాణా, హెూల్ సేల్ ప్లాస్టిక్ షాప్ ల యజమానులతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగినది. నిత్య జీవితంలో మనం వాడే ప్లాస్టిక్ వలన ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నందున, భావితరాల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉండాలని కమీషనర్ గారు కోరారు. రహదారుల ప్రక్కన స్థలాలను ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తూ ట్రాఫిక్కు అంతరాయం ఏర్పాటు చేస్తున్నారని వారిని తక్షణమే తొలగించాలని సూచించారు ఒక పర్యాయం పట్టణంలో తమ సిబ్బందితో తొలగించినప్పటికీ మరల వ్యాపారాలను గుడారాలు ఏర్పాటు చేసి విక్రయాలు చేస్తున్నారని వాటిని రెండు రోజుల్లో తొలగించడం జరుగుతుందని తెలియజేశారు ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చూడటమే తమ బాధ్యత అన్నారు ఈ కార్యక్రమం లో శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం! అమృత మిల్క్ సెంటర్ పై ఫుడ్ ఇన్స్పెక్టర్ ఉక్కుపాదం...



మెట్‌పల్లి ( జనం రిపోర్టర్ ) : జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణం రాజకలామందిర్ లేడీస్ గేట్ వద్ద అమృత మిల్క్ సెంటర్ ను ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష తనిఖీ చేసి ఉక్కు పాదం మోపారు. కల్తీ నెయ్యి, అన్నిరకాల పచ్చళ్ళు వీటిని తయారు చేయడానికి ఉపయోగిస్తున్న కల్తీ పదార్థాలను సీజ్ చేశారు. మిగత కొన్ని పదార్థాలను మున్సిపల్ చెత్త వాహనంలో డంపింగ్ యార్డ్ కు తరలించారు. అమృత మిల్క్ సెంటర్ వారు అమ్ముతున్న




పదార్థాలు ప్రజలు తినడానికి నిరుపయోగమైనయని గుర్తించామన్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న అమృత మిల్క్ సెంటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు పదార్థాల నాణ్యతను గమనించిన తర్వాతనే కొనుగోలు చేయాలని సూచించారు. మరొక్కసారి ఇలాంటి అమ్మకాలు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష హెచ్చరించారు.

## ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ పనులు పరిశీలన



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : గౌరవ ఎంపీడీవో బుధవారం నిజాంపట్నం మండలంలోని గరువుపాలెం పంచాయతిలో జరుగుతున్న ఎంజీఎంఆర్ఇజిఎస్ ఉపాధి హామీ పనులను పరిశీలించడం జరిగింది. అందులో భాగంగా ప్రతి ఒక్కరి దగ్గర పనిముట్లు ఉండాలని అలానే వెంట తాగటానికి మంచి నీళ్లు తెచ్చుకోవాలని మరియు జాబ్ కార్డులు తెచ్చుకోవాలని సూచించారు మరి ముఖ్యంగా అందరికీ పని పెట్టాలని, రాని వాళ్ళకి మాస్టర్లు వేయకూడదని దానివల్ల పనికొచ్చే వారికి వేతనం తగ్గుతుందని సూచించారు

## బాపునగర్ సీసీ రోడ్ల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ( జనం రిపోర్టర్ ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ పరిధిలోని బాపు నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారిని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి



మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 24,50,000 రూ మంజూరు చేయించిలి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంటయ్య, గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దయ్య ,ఆగమయ్య, జెస్సి, ఈశ్వర్, వీరేష్ , మల్లికార్జున్ రావు, బాపు నగర్ కాలనీ అధ్యక్షులు జగదీష్ గౌడ్, డివిజన్ నాయకులు ఎండీ . జాకీర్, రాధాకృష్ణ, ఖయుమ్, ప్రదీప్, రాజు గౌడ్ మహిళ నాయకురాలు ఏ -బ్లాక్ ప్రధాన కార్యదర్శి అశ్విని, డివిజన్ మహిళ అధ్యక్షురాలు సుజాత మరియు జ్యోతి, లత, సంగీత, మమత, హైమావతి రెడ్డి, సంగమ్మ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి రిటైర్డు విద్యుత్ ఉద్యోగి రూ.1లక్ష విరాళం :



ఇబ్రహీంపట్నం, ( జనం రిపోర్టర్ ): ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదు..తాను సంపాదించిన మొత్తంలో సమాజ హితం కోసం ఎంత దానం చేస్తున్నామన్నది విషయం..వివరాల్లోకి వెళితే,జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం రిటైర్డు లైన్ ఇన్స్పెక్టర్ చింతకింది హనుమంత్ ప్రసాద్ తన పెన్షన్ నుండి 1 లక్ష రూపాయలు ఇటిక్యాల నివేదిత వృద్ధాశ్రమం కొరకు విరాళం అందించారు. ఇందుకు మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు హనుమంత్ ప్రసాద్, జమున దంపతులను అభినందించారు. ఇలాంటి ఉద్యోగులు అరుదుగా ఉంటారని, ఉద్యోగాలు చేసి జీవితంలో మంచిగా స్థిరపడిన ఉద్యోగులు ప్రసాద్ ను ఆదర్శంగా తీసుకొని వృద్ధులు, అనాథల సంక్షేమం కొరకు పాటుపడితే గొప్ప సంతృప్తి లభిస్తుందని ఉద్బోధించారు. ఇదే పరిపూర్ణ మానవత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ మనోహర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రావు, సురభి భూమరావు, సుఖేందర్ గౌడ్, ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పదవికే వన్నె తెచ్చిన వ్యక్తి
## చిర్రి బాలరాజు : మండల ప్రెసిడెంట్ ఆదినారాయణ



వేలేరుపాడు ( జనం రిపోర్టర్ ): ఎమ్మెల్యే పదవి వస్తే చాలు హంగు ఆర్భాటం,ప్రజల మధ్య కంటే కాంట్రాక్టులు, పంచాయతీలలో మునిగి తేలే ఎమ్మెల్యేలనే ఇప్పటి వరకు చూసాం అని నిజంగా ప్రజల కోసం, ప్రజల పక్షాన, ప్రజల గొంతుకై బుధవారం రోజున జరిగిన శాసన సభ లో పోలవరం నిర్వాసితుల తరపున ముఖ్యంగా వేలేరుపాడు, కుక్కునూరు, పోలవరం మండలాల్లోని ప్రజలు గోదావరి వరదల వలన గత పదిహేను సంవత్సరాలుగా పడుతున్న అవస్థలను చూసి కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరునెలల్లోనే నిర్వాసితుల ఖాతాల్లో వంద కోట్ల రూపాయలు జమ చేసిందని గుర్తు చేశారన్నారు, గత వైసీపీ ప్రభుత్వంలో గిరిజన నిర్వాసితుల భూములను అడ్డం పెట్టుకుని డబ్బులు సంపాదించుకున్నారన్నారు, కానీ ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు, ఏ ఒక్క నిర్వాసితునకు అన్యాయం జరగదని ప్రతి ఒక్కరు ఈ ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారన్నారు, నిత్యం ప్రజా సేవకై పరితపించే వ్యక్తి చిర్రి, బాలరాజు అని మండల నాయకులు తెలిపారు, పోలవరం శాసన సభ టికెట్ ను బాలరాజు కి పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇవ్వడం ఒకరకంగా పోలవరం ప్రజలు అదృష్టంగా భావించాలన్నారు, ఏజెన్సీ టైగర్ కరాటం రాంబాబు,కరాటం,సాయి, గడ్డమనుగు, రవి కుమార్ గారి కృషి ఎంతో ఉందన్నారు, ఈ కార్యక్రమం లో వేలేరుపాడు ప్రధాన కార్యదర్శి, మేచినేని, సంజయ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ క్రాంతి, జనసేన నాయకులు వంశీ, భాను, శివరామ్ ప్రసాద్, సుధాకర్, సత్తి బాబు, సాయి, కిరణ్, కౌశిక్, మోహన్, కళ్యాణ్, సమ్మయ్య మొదలైన వారు పాల్గొన్నారు

## గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ గా ఎం.రుక్మండయ్య



రాజవొమ్మంగి,రంపచోడవరం ( జనం రిపోర్టర్ ): బుధవారం సాయంకాలం రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వారి కార్యాలయంలో నూతన డిప్యూటీ డైరెక్టర్ గా యం.రుక్మండయ్య పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా యం. రుక్మాంగయ్య మాట్లాడుతూ కృష్ణ,ఎన్టీఆర్ జిల్లాలలో గిరిజన సంక్షేమ శాఖ డిటిడబ్ల్యూఓగా, పార్వతిపురం ఐటీడీఏలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్గా కొంతకాలం పనిచేయడం జరిగిందని అదేవిధంగా రంపచోడవరం ఐటీడీఏలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయ పరిధిలో గల ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలల అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యలు,కార్యాలయ అధికారుల సిబ్బంది సమస్యలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని అదేవిధంగా గిరిజన ప్రాంత విద్య అభివృద్ధికి నా వంతు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ వారి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వారి సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు పాటిస్తూ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంపచోడవరం నూతన గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కార్యాలయ సూపర్డెంట్ బి. కిషోర్, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, పి. వెంకటేశ్వరరావు, చక్రధర్, రాజన్న, పి. భీమిరెడ్డి, విల్టన్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

# బీసీ కులగణనతో సామాజిక న్యాయం
# ముదిరాజ్ లకు పెరగనున్న రాజకీయ అవకాశాలు.

**ఈ అవకాశాన్ని ముదిరాజ్ బిడ్డలు అందిపుచ్చుకోవాలి..**
**కాంగ్రెస్ ప్రభుత్వం వలనే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు..రాహుల్ గాంధీ గారి ఆలోచన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సాధ్యమైంది**
**ముదిరాజులమంతా కాంగ్రెస్ కు రుణపడి ఉంటాం**
**త్వరలో లక్షలాది మంది బీసీలతో భారీ కృతజ్ఞత సభ**
**నీలం మధు ముదిరాజ్శంషాబాద్ లో ముదిరాజ్ కృతజ్ఞత సభ..ప్రజాప్రభుత్వానికి కృతజ్ఞతలు**
**సీఎం మరియు కాంగ్రెస్ అగ్రనాయకుల చిత్రపటానికి పాలాభిషేకంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం**



( జనం రిపోర్టర్ ): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన చారిత్రాత్మక నిర్ణయం అని, ఈ బీసీ కులగణనతో ముదిరాజులకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం తొండుపల్లి - శంషాబాద్ పరిధిలోని ఎంఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముదిరాజ్ కృతజ్ఞత



సభలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ జనాభా ప్రాతిపాదికన అన్ని వర్గాలకు రాజకీయ అవకాశాలను కల్పించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని కొనియాడారు. బీసీ కులగణన తో బీసీలలో ముదిరాజ్ లు అగ్రభాగంలో ఉన్నారని తెలిపారు. దీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజుల ప్రాతినిధ్యం పెరగనుందన్నారు. దీంతో మన జాతి బిడ్డలకు రాజకీయంగా మంచి రోజులు రానున్నాయని సరికొత్త నాయకులు పుట్టుక రావడానికి ఇది సదవకాశమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే ఈ మహత్తర నిర్ణయం సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ సహాయం తో ఇప్పటికే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను



కల్పించే దిశగా అడుగులు వేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీసీ కులగణనతో మన జాతికి లభించే ప్రాధాన్యాన్ని సద్వినియోగం చేసుకొని రాజకీయంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. మనకి సదవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ముదిరాజ్ బిడ్డలంతా కాంగ్రెస్ కి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముదిరాజుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని మాకు రాజకీయ అవకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని తెలిపారు.బీసీ కులగలను చేపట్టి బీసీలకు సామాజిక న్యాయాన్ని అందిస్తున్న కాంగ్రెస్ అధిష్టానానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు త్వరలో లక్షలాదిమంది బీసీలతో కలిసి కృతజ్ఞత సభ ఏర్పాటు చేస్తామని ఆయన వేదిక మీదుగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కాసాని వీరేష్, అందే బాబన్న, గుండ్లపల్లి శ్రీనివాస్, మిద్దెల సంతోష్, జగన్మోహన్,వెంకటేశ్, డీఎల్ పాండు, లాలాపేట లల్లు,నీలకంఠ, వెంకటేశ్, తలారి మల్లేష్, మర్రి ప్రభాకర్, ముల కనకయ్య,బలుగారి నర్సింలు,నారాబోయిన శ్రీనివాస్,సుంకరబోయిన మహేష్,ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు
## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి....
## సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 05. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వారికి వేతనాలు పెంచాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి ఆర్జీ -3 ఏరియా లోని ఓసిపి వన్ సి.హెచ్.పి లో జరిగిన కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఒక రోజు విధులకు హాజరు కాకపోతే డబ్బులు పెనాల్టీ వేసే సర్క్యులర్ ను ఉపసంహరించుకోవాలని, సి.హెచ్.పి లో పని చేసే బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు సెమి స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని , షిఫ్ట్ సమయాన్ని ఏడు గంటలకు మార్చాలని, కార్మికులకు రెండు జతల బట్టలు, సేఫ్టీ కి సంబంధించిన పనిముట్లను వెంటనే ఇవ్వాలని, కార్మికులపై కక్ష్య సాధింపు చర్యలు మానుకోవాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల సింగరేణి వ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి ఏఐటియుసి ప్రత్యక్ష పోరాటాలకు పిలుపు నిస్తుందని, కార్మిక వర్గం ఏఐటియుసి పిలుపు ఇచ్చే పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన కాంట్రాక్టు కార్మికుల ను కోరారు. ఇంకా ఈ సమావేశంలో నాయకులు శంకర్ గౌడ్ తిరుపతి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రచురణార్థం
## టీడబ్ల్యూజేఎఫ్ పాలకుల పక్షం కాదు..పాత్రికేయుల పక్షమే
### -రాష్ట్రవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో నిలవాలి
### -కుత్బుల్లాపూర్ లో సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



కుత్బుల్లాపూర్, ( జనం రిపోర్టర్ ): రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల ఆదరణతో నేడు నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. బుధవారం మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారం సర్కిల్ పరిధి నల్లగుట్ట నరసింహస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు,ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తి నైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్థవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల, పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ..., తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్.కె సలీమా, తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గుమ్మడి హరి ప్రసాద్, రోజారాణి, నియోజకవర్గం కార్యదర్శి శంకర్, గోవిందరావు, డప్పు రామస్వామి, శివపార్వతి, దామెర జగదీష్ గుప్తా, దుర్గారావు, వీరేష్ ముదిరాజ్, సంజీవ్ కుమార్, శివకుమార్, సత్యనారాయణ, మంజుల రెడ్డి, వెంకట్, బాలరాజు, కావలి మోహన్, శివకుమార్ గౌడ్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జీనపల్లి ధన్విక పాప పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద పిల్లలకు అన్నదానం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : పొదిలి: జీనపల్లి ధన్విక పాప పుట్టినరోజును సేవా కార్యక్రమాల మధ్య జరుపుకోవాలని వారి తల్లి జిన్నపల్లి లక్ష్మి గారు నిర్ణయించారు. ఈ మేరకు, దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదిలి కాలేజ్ రోడ్డులోని ఒక ప్రాంతంలో తిరుగుతున్న నిరుపేద పిల్లలకు శుభప్రదమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నరసింహ, ఆంజనేయులు, రాధ, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఏదైనా మంచిది చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లల కళ్లల్లో కనబడిన ఆనందం ఈ సదుద్దేశం విజయాన్ని చాటిచెప్పింది.జీనపల్లి ధన్విక పాపకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ముందడుగు వేస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు సహకరించాలని, వీటిని మరింత విస్తరించేందుకు అందరూ ముందుకు రావాలని నరసింహ కోరారు.

## మా సమస్య పరిష్కరించండి: మారుపేర్ల బాధితులు....
## సింఎండితో జరిగే మీటింగ్ లో మా సమస్య పరిష్కారం చేయండి...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చి 05. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7,8 తేది లలో హైదరాబాద్ లో జరిగే సి అండ్ ఎండి స్థాయి సమావేశంలో మా సమస్య ను పరిష్కరించాలని కోరుతూ మారుపేర్లు, విజిలెన్స్ బాధితుల డిపెండెంట్ లు బుధవారం గోదావరిఖని లో గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ, మీ సమస్య పరిష్కారం కోసం ఎల్లుండి జరిగే సిఎండి లెవెల్ మీటింగ్ లో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి, కృషి చేస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ దంపతులకు సలామ్..! మరణానంతరం నేత్ర, అవయవ, దేహదానంకు అంగీకారం..

దంపతులను అభినందించిన సదాశయ ఫౌండేషన్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం: మార్చి 05.గోదావరిఖనిలో హెూల్ సేల్ వ్యాపారం నిర్వహిస్తున్న కొత్త చంద్రప్రసాద్-వరలక్ష్మి దంపతులు బుధవారం స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. వరలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా తమ ఇద్దరి మరణానంతరం ఇద్దరి నేత్రాలు, అవయవాలు, దేహదానాలను చేస్తామని దంపతులిద్దరూ అంగీకారాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ ముఖ్య సలహాదారులు, ఎస్ఎంఎస్ ప్లాంట్ మాజీ ప్రాజెక్ట్ ఆఫీసర్ నూక రమేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసు ఆ దంపతులు వారికి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేత్ర అవయవాలు దానం చేసి పలువురికి పునర్జన్మ కల్పించాలని సంకల్పించడం, అలాగే తమ దేహాలను వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దోహదపడాలని తీసుకున్న నిర్ణయం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చంద్రప్రసాద్ తల్లిదండ్రులు కొత్త రాజయ్య-వజ్రమ్మతోపాటు బంధువులు గుండా శంకరయ్య, గుండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్చరిక పెదకాకాని సెంటర్లో ప్రమాదాలు జరుగు ప్రదేశ





పెదకాకాని ( జనం రిపోర్టర్ ) :మండల కేంద్రమైన పెదకాకాని జిల్లా పరిషత్ హై స్కూల్ సర్వీస్ రోడ్డు నుండి గౌడ పాలెం వెళ్లే మూల మలుపు వద్ద ఒక హెూటల్ .బిర్యాని పాయింట్ పాలకేంద్రం .టీ షాపులు. ఎస్బిఐ బ్యాంక్. షాపులు. ఇలా అనేకమైన వి ఉండటంతో రోడ్డు పగిలి ప్రమాద ప్రమాదభరితంగా గుంట ఏర్పడి పాదాచార్లకు, వాహనదారులకు పార్కింగ్ లేక రోడ్డుపైనే ఆటోలు బైకులు ఇలా అన్ని రోడ్డుకి అడ్డంగా ఉండటంతో ఇబ్బందికరంగా మారింది. గతంలో ఆ ప్రాంతంలోనే ద్విచక్ర వాహనంపై వస్తున్న భార్య భర్తలకు యాక్సిడెంట్ జరిగి భార్య అక్కడికక్కడే మృతి చెందగా , భర్తకు గాయాలై ప్రాణాలతో బయటపడ్డాడు.రెండుమూడు రోజుల క్రితం ఒక మహిళ అటుగా వెళుతూ ప్రమాదవశాత్తు కాలుజారి ఆ గుంటలోన పడి కాలు విరిగినట్లు సమాచారం. ఎన్నో ప్రమాదాలకు కారణమైన ఆ ప్రాంతాన్ని సంబంధిత అధికారులు పరిశీలించి రోడ్డుపైన వాహనాలు నిలపకుండా బైకులు ఆటోలు బళ్ళు వాటి ఎదురుగా ఉండకుండా చూడాలి అలాగే తక్షణం మరమ్మతులు చేయాలని ప్రజల కోరుతున్నారు.

## వివిఐటి కళాశాలను సందర్శించిన కెనడా మంత్రి



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో ద్వైపాక్షిక సంభందాల కోసం రాష్ట్రంలో పర్యటిస్తున్న న్యూఢిల్లీ లోని కెనడా హైకమిషన్ మంత్రి (వాణిజ్య వ్యవహారాలు) రయాన్ వార్డ్, హైదరాబాద్లోని కెనడా ట్రేడ్ కమీషనర్ విక్రమ్ జైన్తో కలసి వివిఐటి కళాశాలను సందర్శించారు. వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్ లతో కలిసి కళాశాలలోని మౌళిక వసతులు, సీమన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, గూగుల్ కోడ్ ల్యాబ్లను వీక్షించి అనంతరం విద్యార్థులకు కెనడాలో ఉన్న విద్యా ఉపాధి అవకాశాలపై చర్చించారు. వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులకు కెనడా నందు విస్తృత మైన ఉపాధి అవకాశాలు ఉన్నాయనీ, డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్, స్టూడెంట్ ఎక్సేంజ్ తోపాటుగా ఉపాధితో కూడిన ఉన్నత విద్యాను అందించేందుకు, విద్యార్థులకు భారతదేశం మరియు కెనడాల మధ్య పరిశోధనా కార్యకలాపాలను రూపొందించేరుకు వీలుపడేలా కెనడా మంత్రితో చర్చలు సాగినట్లు తెలిపారు.

## పేదల గృహాలకు మరమ్మత్తులు చేయండి
## జీవించే హక్కుకు రక్షణ కల్పించండి??ముఖ్యమంత్రి??



పెదకాకాని దుగ్గిరాల ( జనం రిపోర్టర్ ) : పేదల మనుగడపై మరణశాసనం ఖిస్తున్న గృహాల మరమ్మత్తులు పేదరికం ఆర్థిక బలహీనత వలన స్వయంగా మరమ్మత్తులు చేసుకోలేకపోతున్న ప్రజలు గృహాల స్లాబులకు పగుళ్లు వచ్చి రంధ్రాలు ఏర్పడి ప్రజలపై పడుట వలన గోడలకు పగుళ్లు వచ్చి ప్రమాదాల బారిన పడుతున్న పేదలు పేదలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న దశాబ్దాల క్రితం ప్రభుత్వ పథకం క్రింద నిర్మించుకున్న పక్కా గృహాల పరిస్థితి అటు మరమ్మతులు చేసుకునే స్తోమత లేక ఇటు మరలా ప్రభుత్వ పథకం క్రింద మరలా శాశ్వత గృహాలు నిర్మించుకునే అర్హత లేక దిన దిన గండంతో అల్లాడి పోతున్న పేద జనం పేదల మనుగడకు ప్రమాద ఘంటికలు మోగిస్తున్న సదరు గృహాల మరమ్మత్తులు చేయించి పేద కుటుంబాల రక్షణ సామాజిక భద్రత కల్పించి జీవించే హక్కులను పునరుద్ధరించాలి. తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ చౌదరికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించిన చిలువూరు మహిళలు.పేదల సమస్యను పరిశీలించి / అధ్యయనం చేసి నారా లోకేష్ తో చర్చించి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని శాసన మండలిలో కూడా సదరు సమస్యని ప్రస్తావిస్తానని శ్రీకాంత్ చౌదరి హామీశ్రీ చిలువూరు నాగ రాజు మాదిగ న్యాయవాది ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్

# దేవన్నపేట ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ స్థాయిలో ప్రతిభా పాటవ పోటీలు





హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం లోని గ్రామం దేవన్నపేటలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ స్థాయిలో విద్యార్థులకు పఠన, లిఖిత, గణితోత్సవ ప్రతిభా పాటవ పోటీలను నిర్వహించడం జరిగింది. విద్యార్థుల లో దాగి వున్న సృజనాత్మకతను వెలికి తీయడం వారి నైపుణ్యాలను పరిశీలించి ప్రోత్సహించడం లాంటి లక్ష్యాలకు అను గుణంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు డి. రమాదేవి మాట్లాడుతూ ఈ పఠన, లిఖిత, గణిత, ప్రతిభా పాటవాల పోటీల సందర్భంగా విద్యార్థుల యొక్క స్థాయిని అంచనా వేయడంతో పాటు వారికి కావలసిన శిక్షణ అవసరాన్ని తెలుసు కోవడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ స్థాయిలో ఉన్న 12 పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ బహుమతి ప్రధానం చేయడం జరిగిందనీ ప్రధానోపాధ్యాయురాలు డి. రమాదేవి తెలిపారు.

## కొత్తగడి సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఆత్మహత్య ప్రయత్నం చేసి గాయపడిన విద్యార్థిని తబితను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి,వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌ. శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని కొత్తగాడి గురుకుల పాఠశాలలో జరిగినసంఘటన పూర్వ వివరాలను తెలుసుకున్న స్పీకర్ ప్రసాద్ కుమార్ విద్యార్థినికి దైర్యం తెలపడంతో పాటు,విచారణ చేయించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.సంఘటన జరిగిన రోజు వెంటనే స్థానిక నాయకులను కొత్తగడి సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వద్దకు పంపి గాయపడిన విద్యార్థిని తబితకు అవసరమైన వైద్య సహాయం అందించాల్సిందిగా స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆదేశాలు జారీ చేయడంతో పాటుగా విద్యార్థిని తబితతో స్వయంగా ఫోన్లో మాట్లాడడం జరిగింది.

## ఘనంగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి జన్మదిన వేడుకలు



గుడిబండ(జనం రిపోర్టర్) : తెదేపా రాష్ట్ర కార్యదర్శి మాజీ జడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి జన్మదిన వేడుకలను లాయర్ శివకుమార్ ఇంటిదగ్గర ఘనంగా నిర్వహించారు తెదేపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్ని కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ మదనకుంటప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ తెలుగుదేశం పార్టీ అధినాయకత్వానికి విధేయులుగా పనిచేస్తున్న డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని మండల కన్వీనర్ మద్దనకుంటప్పా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దనకుంటప్ప, క్లస్టర్ ఇంచార్జ్ భీమ్ రాజు,లాయర్ శివకుమార్,మాజీ ఎంపిటిసి భోజరాజు,విలేకర్లు షబ్బీర్,తిమ్మప్ప,డీలర్ జనార్ధన్,శ్రీ రామప్ప,అశోక్ ఈరన్న,సిద్ధ గంగప్ప గౌస్ పీర్ షాబు,రుద్రమణి కొంకల్లు రామాంజనేయులు,నిరంజన్,ఫీల్డ్ అసిస్టెంట్లు చిగతుర్పి మంజునాథ్,దేవరహట్టి ఉమేష్ మారుతి శ్రీకాంత్ రమేష్ చిత్రలింగ,వెంకటరమణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పరిమళించిన మానవత్వం!!
## అనాధ పిల్లలకు పట్టు వస్త్రాలను అందజేసిన ధర్మవరం దాతలు!!!



శింగనమల నియోజకవర్గ(జనం రిపోర్టర్) :మండల కేంద్రంలో గల శ్రీ సత్యసాయి అనాధ ఆశ్రమంలో గల అనాధ పిల్లలకు సత్యసాయి జిల్లా ధర్మవరం కి చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, కన్స్యూమర్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ చైర్మన్, యువర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పోలా ప్రభాకర్, యువర్స్ ఫౌండేషన్ సభ్యులు రామాంజనేయులు, వ్యాపారవేత్తలు చందా నారాయణస్వామి, . శశిభూషణ్ తదితరులు అనాధ పిల్లలకు 24 పట్టు లంగాలు, 10 పట్టు చీరలు వితరణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వీరు చేసిన దానధర్మాలకు అనుగుణంగా అనాధ పిల్లలతో పలు దేవుళ్ళ స్తోత్రాలను ఆశ్రమ నిర్వాహకుడు గోపాల్ రెడ్డి పటింప చేసారు. వీరు వీరి కుటుంబాలు చేసిన దాన ధర్మాల వలన వీరు వీరి కుటుంబాల వారు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, నిండునూరేళ్లు ఉండాలని శ్రీ భగవద్గీత శ్లోకాలు, శ్రీ సత్య దేవునికి వేదమంత్రాలతో అనాధ పిల్లలతో ఆశ్రమ నిర్వాహకుడు ప్రార్థన చేపించడం జరిగింది. అనంతరం అనాధ పిల్లలకు పట్టు లంగాలను, పట్టు చీరలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గవ్వల శివశంకర్, శ్రీధర్, చింతా రామకృష్ణ, విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలోని నేషనల్ హైవె మరియు వివిధ ప్రాజెక్టుల భూసేకరణకు సంబంధించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన

# జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్) : వికారాబాద్ కలెక్టర్ చాంబర్ లో సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హైవే తో పాటుగా జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోతున్న రైతుల సమ్మతితో త్వరితగతిన భూ సేకరణ అవార్డు పాస్ చేయాలనీ ఆదేశించారు. వివాదములో గల



భూములకు సంబంధించి నష్ట పరిహారం ఆయా కోర్టులలో డిపాజిట్ చేసి భూ సేకరణ ప్రాసెస్ పూర్తి చేసి ఆయా ప్రాజెక్టుల పనులు చేపట్ట వలసిందిగా సంబంధిత అధికారులను కోరారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఇంజనీర్లు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



## : తీవ్ర నీటి సమస్యతో విలవిలలాడుతున్న పులసలనూతల గ్రామ ప్రజలు...



నార్పల(జనం రిపోర్టర్) :అధికారులకు మరియు నాయకులకు తెలియజేయడమేమనగా పులసలనూతల గ్రామస్తులు నీటి సమస్యతో చాలా ఇబ్బంది పడుతున్నారని, కనీసం రోజుకు ఒకసారైనా కొళాయి నీళ్లు వస్తే బాగుండని ప్రస్తుతం అవి కూడా రాకుండా పోయాయని గ్రామస్తులు వాపోతున్నారు. నీటి కోసం ఎక్కడెక్కడో ఉన్న బోరుల నుంచి తీసుకురావడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నామన్నారు. పంచాయతీ నీళ్లు వదిలే అతను కూడా సక్రమంగా నీళ్లు వదలడం లేదని అందరు నాయకులు ఎన్నికల సమయంలో తమ వద్దకు ఓట్లు అడగడానికి వస్తారు కానీ ఇలాంటి సమస్యలు వచ్చిన టైంలో మమ్మల్ని ఆదుకునే నాయకులే కరువయ్యారని పులసలనూతల గ్రామ ప్రజలు వాపోతున్నారు. దయచేసి మా బాధని అర్థం చేసుకొని నీటి సమస్యను తీర్చాలని పులుసల నూతల గ్రామస్తులు పంచాయతీ అధికారులను కోరుతున్నారు.

## వెదురుగట్టలో శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



చొప్పదండి,(జనం రిపోర్టర్) :మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభమై ఈనెల 15 వరకు అంగ రంగ వైభవంగా జరుగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీ క్రోధి నామ సంవత్సర పాల్గుణ శు: సప్తమి 6 వ తేది గురువారం నుండి అధ్యయన ఉత్సవముతో ప్రారంభించి పాల్గుణ బ: పాడ్యమి ఈ నెల 15 వ తేదీ శనివారం వరుకు శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవములు జరుగనున్నాయి. 6 వ తేదీ గురువారం సాయంత్రం 7 గంటలకు అధ్యాయనోత్సవము (తోళ్లక్కం) తో ప్రారంభ%శీ% ద్రావిడ వేద ప్రబంధ పారాయణము,తీర్థప్రసాద వితరణ 7 వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుండి ద్రావిడ వేద ప్రబంధ పారాయణము,తీర్థప్రసాద వితరణ. 8 వ తేదీ శనివారం రోజున ఉదయం 7 గంటల నుండి 9గంటల వరకు మరియు సాయంత్రం 7 గంటల నుండి ద్రావిడ వేద ప్రబంధ పారాయణము, (శాత్తుమర) పరమపదోత్సవము తీర్థ ప్రసాద వితరణ. 9 వ తేదీ ఆదివారం రోజున ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు సేవా కాలము తీర్థప్రసాద వితరణ సాయంత్రం 7 గంటల లకు శ్రీ స్వామి వారి ఎదురుకోలు. తదనంతరము తీర్థప్రసాద వితరణ. 10 వ తేదీ సోమవారం రోజున ఉదయం విష్వక్సేనారాధన, 11-35లకు ధ్వజారోహణ,అంకురారోపణ,సాయంత్రం 4 గంటలకు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణం మరియు సాయంత్రం 7 గంటలకు అగ్నిప్రతిష్ట, స్థాలిపాకం హోమము,బలిహారణ, తీర్థప్రసాద వితరణ. 11 వ తేదీ మంగళవారం రోజున ఉదయం 8గంటల నుండి సేవాకాలము, నిత్యహోమము, బలిహారణ,తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 7 గంటలకు నిత్యహోమము, బలిహారణ,తీర్థప్రసాద వితరణ. 12 వ తేదీ బుధవారం రోజున ఉదయం 8 గంటలకు నుండి సేవాకాలము, నిత్యహోమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 7 గంటలకు నిత్యహోమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ. 13 వ తేదీ గురువారం రోజున ఉదయం 7 గంటలకు సేవాకాలం నిత్యహోమం,బలిహారణ తీర్థప్రసాద వితరణ సాయంత్రం 4 గంటల నుండి పులిగుట్ట రామస్వామి వద్దకు "శకటోత్సవము" (బండ్లు తిరుగుట) రాత్రి బలిహారణ, తీర్థప్రసాద వితరణ. 14 వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 7 గంటలకు సేవాకాలం నిత్యహోమం,బలిహారణ తీర్థప్రసాద వితరణ. సాయంత్రం 7-00గ0??లకు దీపాలంకరణ,నిత్యహోమం,బలిహారణ తీర్థప్రసాద వితరణ. 15 వ తేదీ శనివారం రోజున ఉదయం 6 గంటల నుండి సేవాకాలము,పారాయణము,రథహోమము,రథబలి,రథోత్సవము,మధ్యాహ్నం 2 గంటల నుండి శేషహోమము ,మహాపూర్ణాహుతి, బలిహరణం, తీర్థప్రసాద వితరణ. సాయంత్రం 7 గంటల నుండి ద్వాదశారాధన,పుష్పయాగం,(నాకబలి),సప్తహవరణము,గ్రామబలి,ఏకాంతసేవా,తీర్థప్రసాద వితరణ. పండిత సన్మానం తదితర కార్యకమం తో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

## బాపట్ల జిల్లా నుండి ప్రభుత్వానికి 100 కోట్లు వచ్చే అవకాశం

### మన రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి

బీచ్ టూరిజం ఉంది రివర్ టూరిజం ఉంది

టెంపుల్ టూరిజం ఉంది హిస్టారికల్ టూరిజం ఉంది

ఆక్వా కల్చర్ ఉంది మన రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందలి అన్నీ వనరులు ఉపయెగించుకోవాలి



బాపట్ల జిల్లా :(జనం రిపోర్టర్) :రాష్ట్రంలో సర్వీస్ సెక్టార్, ఖర్చు పెట్టడం,సంక్షేమం ఇవన్నీ ఒక ఎత్తైతే రాష్ట్రానికి డబ్బులు సంపాదించే సెక్టార్లు ఇండస్ట్రీస్ ఏ కాకుండా ఐటీ సెక్టార్,టూరిజం కూడా ఒక ప్రత్యేకమైన స్థానం,ఆక్వా కల్చర్ కూడా ఉందని అందరికీ తెలిసిందే ఈ రంగాన్ని అభివృద్ధి చేయటం లో మనందరం కూడా ఎందుకంటే బీచ్ టూరిజం ఉంది రివర్ టూరిజం ఉంది మరియు టెంపుల్ టూరిజం ఉంది అలాగే హిస్టారికల్ టూరిజం కూడా ఉంది పక్కనే సింగపూర్ లాంటి దేశాలు చూస్తూ ఉంటే మనతో పాటు సమానంగా పుట్టి కూడా ఈ రోజు ఎంతో ఎత్తుకు డెవలప్ అయ్యాయి. అంటే జవాబిదారితనం కష్టపడే తత్వం తక్కువగా ఉన్నాయని భావన నాకు ఉంది అని అన్నారు. మన రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి టూరిజం ఎంత డెవలప్మెంట్ చెందుతుందో ఈ డబ్బులు మరో విధంగా సంక్షేమాన్ని ఖర్చు పెడతాను కూడా మన టూరిజం మీద ఈసారి చాలా జాగ్రత్తగా మనం చేసుకోగలిగితే ఒక్క మా బాపట్ల విషయానికి వస్తే హైదరాబాద్ కి అలాగే విజయవాడ మన క్యాపిటల్ కి దగ్గర్లో ఒక 80 కిలోమీటర్లో ఉన్న క్లీన్ అండ్ శాండీ బీచ్ మా సూర్యలంక బీచ్ అలాగే అక్కడ రివర్ టూరిజం కూడా దగ్గర దగ్గరగా బాపట్ల నుంచి బ్యాక్ వాటర్ రివర్ మ్యాన్ గ్రూ ట్రీ ద్వారా నిజాంపట్నం దాకా 18 కిలోమీటర్లు ఎప్పుడు ఎనిమిది నుంచి పదివేలలోతున్న మంచి కాలవలు ఉన్నాయి ఆ కాలవలు కూడా సుమారుగా ఒక 100 మీటర్స్ వెడల్పుతో అదే సీమౌత్తులో కలిసే చోటైతే 200 మీటర్లు వెడల్పుతో సరదాగా సి ప్లెయిన్ కూడా అక్కడ దించే విధంగా అంతా నీటుగా ఉంది .చీరాల బాపట్ల మధ్య రాజదండు రోడ్డు అని బ్రిటిష్ టైం నుండి 80 అడుగుల రోడ్డు ఉంది చీరాల సూర్యలంక ఎయిర్ ఫోర్స్ రోడ్డు చీరాల ఓడరేవు వరకు కలిపితే ఆ 12 కిలోమీటర్స్ స్ట్రెచ్ లో సుమారుగా ఒక 10 నుంచి 12 3 స్టార్ , 4 స్టార్, 5 స్టార్ హొటల్స్ వచ్చే అవకాశం ఉంది. ఒక్క హొటల్ మీద సంవత్సరానికి 18% జీఎస్టీ సుమారుగా మూడు కోట్ల రూపాయలు వచ్చే అవకాశం ఉంది అటువంటి పది హొటల్స్ అలాగే కేరళ ప్లేస్ నుంచి హౌసింగ్ బోర్డ్స్ కానీ ఫ్యామిలీ బర్డ్స్ కానీ దాని మీద టిక్కెట్ల ద్వారా వచ్చే డబ్బు కానీ చూస్తే ఒక్క బాపట్ల చీరాల ప్రాంతంలోనే సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 100 కోట్లు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అఖండ గోదావరి నుండి సెంట్రల్ గవర్నమెంట్ నుండి ఈ మధ్యకాలంలో 90 కోట్లు గండికోటకు కూడా కొంత అమౌంట్ వచ్చింది మా సూర్యలంక బీచ్ కూడా 90 కోట్లు వస్తుందని తెలిసింది. సూర్యలంక బీచ్ ఎదురుగా సుమారుగా 26 ఎకరాల పంచాయతీరాజ్ భూమి ఉంది. ఆ భూమిని టూరిజం కింద మార్చమని అడిగాము కానీ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా అక్కడ టోల్ గేట్లు పెట్టి డెవలప్ చేస్తున్నాము. కానీ అది టూరిజమా లేదా పంచాయతీరాజ్ ఆ అని తెలియని పరిస్థితిలో ఉంది బాపట్లకి కూడా సరైన ఆఫీసర్ తో టూరిజం ఆఫీస్ బాపట్ల జిల్లా హెడ్ క్వార్టర్ లో పెడితే చాలా బాగుంటుందని తెలియజేశారు. టూరిజం కి సుమారుగా 269 కోట్లు కేటాయించారు ఈ 269 కోట్లు చాలా పద్ధతిగా జవాబిదారితనంతో మనం ఖర్చు పెట్టగలిగితే వీటి మీద సంవత్సరానికి 20 నుండి 30 రెట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంపద వస్తుందని అని తెలియజేశారు.

## కరోనా సమయంలో నిలిచిపోయిన కాజీపేట, బల్లర్ష రైలు తిరిగి ప్రారంభించాలి.....

కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ని కోరిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 05.ఢీల్లీ: కరోనా సమయంలో నిలిచిపోయిన కాజీపేట నుండి బల్లర్ష రైలు నిలుపుదలతో ప్రయాణికులు, పలు వ్యాపార సంస్థలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ, దక్షిణ మధ్య రైల్వే (ఎస్ సి ఆర్ ) శాఖ అధికారులను కోరిన ఎంపి, వెంటనే రైలు సేవలను తిరిగి ప్రారంభించాలని కోరారు. వెంటనే స్పందించిన రైల్వే శాఖ కాజీపేట నుండి బల్లర్ష రైలు పునరుద్ధరణ చేపట్టిన రైల్వే శాఖ అధికారులు కాజీపేట బల్లర్ష రైలు పునః ప్రారంభంతో హర్షం వ్యక్తం చేస్తున్న తెలంగాణ ప్రజలు.

## ఉపాధి హామీ పథకం పనుల తనిఖీ



నార్పల మండలం (జనం రిపోర్టర్) :గుగుడు లో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఏపీ డి చెన్నకేశవులు తనిఖీ చేశారు కూలీలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు ఉపాధి హామీ అధికారులు సూచనలు మేరకు పనులు నిర్వహిస్తే కనీస వేతనాలు వస్తాయని తెలిపారు. పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు సిబ్బంది పనులు పారదర్శకంగా చేపట్టాలని కోరారు.

## మామిడి రైతులకు రాయితీతో ఫ్రూట్ కవర్లు




నార్పల(జనం రిపోర్టర్) :నాణ్యమైన మామిడి దిగుబడుల కోసం కొత్తగా రాయితీ తో అందిస్తున్న ఫ్రూట్ కవర్ల పథకం ను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన అధికారి శైలజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్రూట్ కవర్లు ఎందుకు వాడాలి అంటే మంగు , మచ్చలు ,కాయల రంగు, మామిడి టెంక పురుగు , పండు ఈగ వివిధ పురుగులు తెగుళ్ళు నుండి రక్షణ ఇచ్చి మంచి నాణ్యమైన దిగుబడి వచ్చే విధంగా తోడ్పడుతుంది. వీటిని ద్వారా ఉపయోగాలు చెక్క గుజ్జుతో తయారు అయిన పేపరు కాయకి మంచి లక్షణాలు ఉంచి చెడు లక్షణాలు తీసివేస్తుంది. ఈ సంచి ఉండటం వలన ఎటువంటి క్రిమి కీటకాలు పండ్లను నాశనం చేయకుండా ఉంటుంది. పురుగు మందులు వాడకం తగ్గుతుంది. కాయలను అధిక సూర్య రష్మి నుండి కాపాడుకోవచ్చు. తొడిమ ధృడంగా ఉంది కాయ పరిమాణం పెరుగుతుంది. అలాగే కాయ మంచి సహజ రంగుని కూడా పెంచుతుంది. అలాగే ఎక్కువ రోజులు పండ్లు పడవకుండా నిల్వ ఉండే లాగా చేస్తుందని ఆమె తెలిపారు. కావలసిన రైతులు మీ రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించగలరు

## ఉపాధి కూలీల బిల్లులు.వెంటనే ఇవ్వాలి నార్పల సీ పీ ఐ మండల కార్యదర్శి గంగాధర్



శింగనమల నియోజకవర్గం/ నార్పల మండలం/ మస్తాన్ మార్చి 5( జనం న్యూస్): మండల పరిధిలోని చామలూరు గ్రామంలో ఉపాధి పనులు చేచి వారాలు దాటిన కరువు బిల్లులు ఇవ్వకపోవడం దారుణమని, వ్యవసాయ పనులు లేక కూలీలంతా ఉపాధి హామీ పనులకు పోతున్నారు. పనులు చేసి నెలలు గడుస్తున్న కరువు పని చేసిన కూళ్ల కోసం ఎదురు చూస్తున్నామన్నారు. కరువు పనులు చేయించుకొని కూళ్ళువ్వక పోతే వాళ్ళ జీవనం ఎలా సాగుతుందని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ కూల్ల వేతనాలను వెంటనే చెల్లించాలని, అలాగే రోజులైపోయిన వారికి ఉపాధి పని దినాలు పెంచి పనులు అడిగిన ప్రతి కూలీలకు పనులు కల్పించాలి, అలాగే పని చేసే చోట ఎండలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి కూలీలకు ఎండబెట్ట కొట్టకుండా టెంట్లు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలి అలాగే మజ్జిగ, ఇవ్వాలి అని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీ %ఇూ% వ్యవసాయ కార్మిక సంఘం ద్వారా ప్రభుత్వ అధికారులను కోరుతున్నాం. చామలూరు గ్రామం నందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన గ్రామ శాఖలు ఏర్పాటు చేయడం జరిగినది. గ్రామ శాఖ కార్యదర్శిగా ఉమాపతి, సహాయ కార్యదర్శిగా రమేష్, 9 మంది సభ్యులతో కలిపి ఏకగ్రీవంగా గ్రామ శాఖ కమిటీని ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమం లో సహాయ కార్యదర్శి చాపల రామాంజి సుధాకర్ సూరి నారాయణప్ప కులాయమ్మ అరుణమ్మ ఇంద్రు రమాదేవి పవన్ లక్ష్మీనారాయణ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

## యదువంశ వృక్షం కువైట్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపిణి

- విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేత



బాపట్ల జిల్లా(జనం రిపోర్టర్) : భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో యదువంశ వృక్షం కువైట్ గ్రూప్ ఆధ్వర్యంలో కీ"శే పునగాని రోశయ్య యాదవ్ 5వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుమారులు: పునగాని వెంకటేష్ యాదవ్, పునగాని వెంకట సుబ్బయ్య యాదవ్, అల్లుళ్ళు: బైనబోయిన



వెంకటసుబ్బయ్య యాదవ్, దొనెల కూటాలు యాదవ్, మితకాల మౌలద్రి యాదవ్ సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు 67 మందికి రూ. 6 వేలు వ్యయం చేసే పరీక్ష ప్యాడ్లు, పెన్నులను నిర్వాహకులు అందించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్. ఆర్ కోటేశ్వరరావు, కారాస్పాండెంట్ పి. మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు సి.హెచ్. శ్రీనివాసరావు, మొహమ్మద్ అన్వర్ హాక్, కె.వి.ఎల్. పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## నిజాం కాలేజీలో ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం




జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం నూతన విద్యా విధానంలో అందిస్తున్న వివిధ రకాలైన ప్రోగ్రాములు విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడంతో పాటు అనేక రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. అబిడ్స్ మార్చి 5 :జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం నూతన విద్యా విధానంలో అందిస్తున్న వివిధ రకాలైన ప్రోగ్రాములు విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడంతో పాటు అనేక రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. ఇగ్నో ప్రాంతీయ స్నాతకోత్సవాన్ని నిజాం కళాశాలలో గల ఏసీ ఆడిటోరియంలో నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. 2047 సంవత్సరానికి 100 సంవత్సరాల స్వతంత్ర భారతదేశం ప్రపంచంలోనే బలమైన ఆర్థిక శక్తిగా ఎదగడంలోనూ దేశంలోని ఆర్థిక అసమానతలను రూపుమాపడంలో యువ విద్యార్థులు, ఉద్యోగులు ముందంజలో ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా భారత దూరవిద్య పితామహుడు తెలంగాణకు చెందిన ప్రొఫెసర్ జి రామ్ రెడ్డి సేవలను కొనియాడారు. హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రానికి సంబంధించి 2370 పిజి, డిగ్రీ, డిప్లొమా సర్టిఫికెట్ స్నాతకోత్సవ డిగ్రీలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ కే రమేష్ వార్షిక నివేదికను సమర్పించారు. హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం నుండి దేశంలోనే అత్యున్నత అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఇద్దరు విద్యార్థులు బంగారు పథకాలను సాధించారని తెలిపారు. దేశవ్యాప్తంగా అందిస్తున్న అనేక రకాల నూతన ప్రోగ్రాములు తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో తేవడంతో హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం ప్రముఖ పాత్ర పోషిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కేంద్రం సహాయక సంచారకులు డాక్టర్ రాజు బోళ్ళ, ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నభా నటేష్.. హీటెక్కిస్తున్న గ్లామర్ ట్రీట్



టాలీవుడ్ గ్లామరస్ బ్యూటీ నభా నటేష్ తన స్టైల్ స్టేట్మెంట్‌తో మరోసారి ఫ్యాన్స్‌ను మెస్మరైజ్ చేసింది. సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటుందో, అదే స్థాయిలో తన స్టన్నింగ్ ఫోటోషూట్‌లను షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన లేటెస్ట్ ఫొటోలు నెటిజన్ల మతిపోగొడుతున్నాయి. ఇందులో నభా తన బోల్డ్ లుక్స్‌తో అందర్నీ ఫిదా చేసేసింది. స్టన్నింగ్ లుక్స్‌తో ఆమె పోస్ట్ చేసిన ఈ ఫోటోషూట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. బ్లాక్ కలర్ కెల్విన్ క్లీన్ బ్రా, లూజ్ బేజీ షర్ట్, మ్యాచింగ్ ట్రౌజర్స్‌లో నభా తన గ్లామర్‌ను మరో లెవెల్‌కు తీసుకెళ్లింది. ఒంటి మీద కవర్ చేసుకునేలా ఒక క్యాజువల్ లుక్ ఇచ్చినప్పటికీ, తన ఎక్స్‌ప్రెషన్స్‌తో సోషల్ మీడియాలో హీటెక్కిస్తోంది. మరీ ముఖ్యంగా ఈ లుక్స్‌లో నభా మోడ్రన్ యాంగిల్‌లో కొత్తగా కనిపిం చడం అభిమానులకు మజానే అందిస్తోంది. ఈ ఫోటోలను షేర్ చేస్తూ, నభా "మార్చి అంటే ఫిబ్రవరి మాత్రమే, మంచి లైటింగ్ ఉంటే!" అంటూ క్యాప్షన్ జత చేసింది. ఈ క్యాప్షన్ ఆమె ఫోటోషూట్‌కు ఎంత కష్టపడ్డారో చెప్పకనే చెబుతోంది. నెటిజన్లు ఆమె లుక్స్‌పై ఫిదా అవుతూ కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు. టాలీవుడ్‌లో నభా గ్లామర్‌కు ఓ రేంజ్ ఉంది, బోల్డ్‌నెస్‌కీ, క్లాస్‌కీ మిక్స్ నువ్వే.. అంటూ కామెంట్స్ చేస్తున్నారు. సినిమాల విషయానికి వస్తే, నభా ప్రస్తుతం 'స్వయంభు' సినిమాలో నిఖిల్‌కు జోడిగా నటిస్తోంది. అలాగే అనే మరో రొమాంటిక్ డ్రామాలో నటిస్తోంది. గతంలో 'ఇస్మార్ట్ శంకర్'తో సూపర్ హిట్ అందుకున్న నభా, మళ్లీ అదే స్థాయి క్రేజ్ తెచ్చుకునే ప్రయత్నంలో ఉంది. ఇటీవలి కాలంలో నటన పరంగా మంచి ప్రాజెక్ట్స్ ఎంపిక చేసుకుంటూ, కెరీర్‌ను కొత్త దిశగా మలచు కుంటోంది.





## లేడీ సూపర్ స్టార్ అని పిలవద్దు, కంఫర్ట్ గా ఉండలేకపోతున్నా: నయనతార



భారత చలన చిత్ర రంగంలో హిరో హీరోయిన్లకు వారి పేరు ముందు ప్రత్యేక ట్యాగ్‌లు ఉండడం మామూలే. ఎన్నో సినిమాలు చేసి ఆడియన్స్ ను అలరిస్తూ తనదైన నటనతో ఆకట్టుకుంటున్న నయనతారను ఆమె అభిమానులు లేడీ సూపర్ స్టార్ అని పిలుచుకుంటూ ఉంటారు. ఇక అసలు విషయానికొస్తే నయనతార ఎప్పుడూ ఏదో విషయంలో వార్తల్లోనే ఉంటుంది. మొన్నా మధ్య ధనుష్ తో గొడవ, కోర్టు కేసుల విషయంలో వార్తల్లో నిలిచిన నయన్, ఇప్పుడు తనను అభిమానులు ప్రేమగా పిలుచుకునే లేడీ సూపర్ స్టార్ అనే పేరుతో పిలవొద్దని చెప్తూ ఓ బహిరంగ లేఖ రాసి దాని ద్వారా వార్తల్లో నిలిచింది.

ఆ పేరుతో కంఫర్ట్ గా ఉండలేనని, దయచేసి తనను అలా పిలవొద్దని నయన్ కోరింది. నటిగా తన జర్నీలో, సక్సెస్‌లో, తను కష్టాల్లో ఉన్నప్పుడు తనకు తోడుగా ఉన్న అందరికీ థ్యాంక్స్ చెప్పిన నయనతార, తన లైఫ్ ఓపెన్ బుక్ అని, అభిమానుల ప్రేమతో తాను చాలా సంతోషంగా ఉన్నానని, ఫ్యాన్స్ లో చాలామంది తనను లేడీ సూపర్ స్టార్ అని పిలుస్తున్నారని, తనపై ప్రేమ, అభిమానంతో అలా పిలవడం తనకు చాలా సంతోషాన్ని, ఆనందాన్ని ఇస్తున్నప్పటికీ తనను నయనతార అని మాత్రమే పిలవాలని అభిమానులను లేఖ ద్వారా కోరింది.

నయనతార పేరు తన గుండెకు చాలా దగ్గరగా ఉంటుందని, ఆ పేరే తనెవరో తనకు తెలియచేస్తూ ఉంటుందని, బిరుదులు, పొగడ్తలు, ప్రశంసలు వెలకట్టలేనివని, కానీ కొన్నిసార్లు అవి మనల్ని కంఫర్ట్ గా ఉండనీయవని నయనతార తెలిపింది. ఎప్పటికీ ఆడియన్స్, ఫ్యాన్స్ సపోర్ట్ తనకుంటుందని నమ్ముతున్నట్టు చెప్పిన నయన్, తానెప్పుడూ కష్టపడుతూనే ఉంటానని, సినిమా మనందర్నీ ఒకటిగా ఉంచుతుందని, నయనతార ఎప్పటికీ నయనతారనే అని లెటర్ లో రాసుకొచ్చింది నయన్. అయితే గతంలో తమిళ స్టార్ హీరో అజిత్ తనను తలా అని పిలవొద్దని చెప్తూ, తనకున్న అఫీషియల్ ఫ్యాన్స్ క్లబ్ ను కూడా రద్దు చేయగా, కమల్ హాసన్ కూడా తనకు ఉలగనాయగన్ అనే ట్యాగ్ తో పిలవొద్దని చెప్పారు. ఇప్పుడు అదే క్లబ్ లోకి నయనతార కూడా జాయినై తనను తన పేరుతో మాత్రమే పిలవాలని, లేడీ సూపర్ స్టార్ అని పిలవొద్దని ఫ్యాన్స్ కు పిలుపునిచ్చింది.

## చీర కట్టిన సుందరి నడుము అందం..!



హీరోయిన్స్‌లో మల్టీ ట్యాలెంటెడ్ ముద్దుగుమ్మలు కొద్ది మంది మాత్రమే ఉంటారు. అలాంటి మల్టీ ట్యాలెంటెడ్ హీరోయిన్స్‌లో ఆండ్రియా జెరెమియా ఒకరు అనడంలో సందేహం లేదు. హరిష్ జయరాజ్ సంగీతం అందించిన అన్నియన్ సినిమాలో కన్నుమ్ కన్నుమ్ నోకియా పాటతో ఆండ్రియా సింగర్‌గా ఎంట్రీ ఇచ్చింది. మొదటి పాటతోనే అందరి దృష్టిని ఆకర్షించిన ఈ అమ్మడు ఆ తర్వాత ఎన్నో పాటలు పాడి అలరించింది. స్టేజ్ షోల్లోనూ తెగ సందడి చేసింది. ఒక మ్యూజిక్ డైరెక్టర్‌తో ప్రేమలో ఉందనే వార్తలు వచ్చాయి. ఆ తర్వాత బ్రేకప్ అంటూ ప్రచారం జరిగింది. కెరీర్ ఆరంభం నుంచి ఈ అమ్మడు సినిమాలతోనే కాకుండా ఏదో ఒక విధంగా వార్తల్లో ఉంటూనే ఉంది. ఆండ్రియా తమిళనాడులోని ఆంగ్లో ఇండియన్ ఫ్యామిలీలో జన్మించింది. తండ్రి మద్రాస్ హైకోర్ట్‌లో న్యాయవాదిగా చేస్తూ ఉండేవారు. చెన్నైలోని సెయింట్ జోసెఫ్స్ సెకండరీ స్కూల్లో, ఉమెన్స్ క్రిస్టియన్ కాలేజ్‌లో చదువు కొనసాగించింది. ఆండ్రియా 8 ఏళ్ల వయసులోనే పియానో వాయించడం నేర్చుకుంది. 10 ఏళ్ల వయసులో యంగ్ స్టార్స్ అనే ఈవెంట్ బృందంలో భాగం అయింది. అందులో ఆండ్రియా పాటలు పాడుతూ ఉండేది. అలా థియేటర్ ఆర్టిస్ట్‌గా పలు నాటకాల్లోనూ కనిపించింది. కాలేజ్ రోజుల నుంచే ఆమెకు నటనపై సింగింగ్ పై ఆసక్తి పెరగడంతో ఇండస్ట్రీ వైపు అడుగులు వేసింది.



తెలుగు సినిమాల్లో నటించినప్పటికీ ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. కానీ ఈమె నటించిన తమిళ సినిమాలు డబ్ అయ్యి తెలుగులో మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో తెలుగులోనూ మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. మొత్తానికి ఆండ్రియా హీరోయిన్‌గా బిజీ బిజీగా ఉంది. సోషల్ మీడియా ద్వారా ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందాల ఆరబోత పోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి తన అందమైన చీర కట్టు ఫోటోను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. ఈసారి నడుము అందం చూపిస్తూ ఆండ్రియా ఇచ్చిన ఫోటో ఫోజ్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.



చీర కట్టులో ముద్దుగుమ్మ ఆండ్రియా చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ కామెంట్ చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. సాధారణంగా ఆండ్రియా ఎక్కువగా మోడ్రన్ డ్రెస్‌ల్లో కనిపిస్తూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఆమె ఎక్కువగా మోడ్రన్ డ్రెస్‌ల్లో ఉన్న ఫోటోలను షేర్ చేస్తూ వచ్చింది. కానీ ఇప్పుడు చీర కట్టులో కనిపించి సర్ ప్రైజ్ చేసింది. చీర కట్టులో నడుము అందం చూపిస్తున్న ఆండ్రియా సరికొత్తగా కనిపిస్తుందని నెటిజన్స్ అంటున్నారు. ఇక ఈ అమ్మడు ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే.. తమిళ్‌లో నాలుగు సినిమాలు చేస్తుంది. ఆ నాలుగు సినిమాలతో పాటు మరో రెండు మూడు సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. ఈ ఏడాదిలో కనీసం మూడు నాలుగు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు ఆండ్రియా రెడీ అవుతోంది.

## అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన హిస్టారికల్ సినిమాలు.. టాప్ 4 ఇవే!



సినీ ప్రేమికులకు రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు కంటే కూడా చరిత్ర ఆధారంగా రూపొందిన చిత్రాలంటే విపరీతమైన మక్కువ పెరిగిపోయింది. భారీ మేకింగ్, గ్రాండ్ విజువల్స్, గొప్ప కథనంతో కూడిన ఇతిహాస చిత్రాలు ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని కలిగిస్తున్నాయి. గతంలో 'బాజీరావు మస్తాని', 'తన్హాజీ', 'పద్మావత్' లాంటి సినిమాలు హిస్టారికల్ జానర్‌లో ఘనవిజయం సాధించాయి. అయితే ఇప్పుడు ఆ లిస్టులోకి మరో అద్భుత చిత్రం చేరింది.. అదే 'ఛావా'. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. చరిత్రలో మరిచిపోలేని పాత్రలతో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న ఈ నాలుగు హిస్టారికల్ మూవీ రికార్డుల కలెక్షన్స్ ఈ విధంగా ఉన్నాయి. %శాశ్రీంశీ =ఘుం% - ధమాకా ఆడింది శ్రీలీల వల్ల కాదు: ప్రసన్న కుమార్ బెజవాడ 'ఛావా' %-% 601 కోట్ల కలెక్షన్లతో అగ్రస్థానంలో ఇటీవల 'ఛావా' చిత్రం బాలీవుడ్‌లో అంచనాలకు మించి ఘనవిజయం సాధించింది. శంభాజీ మహారాజ్ జీవితగాథ ఆధారంగా రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకుల హృదయాలను కదిలించింది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా తొలివారమే రూ. 300 కోట్లకు పైగా వసూలు చేయగా, రెండవ వారంలోనే 555 కోట్ల మార్కును దాటింది. తాజాగా ప్రపంచవ్యాప్తంగా రూ. 601 కోట్లను రాబట్టి 'హయ్యెస్ట్ గ్రాసింగ్ హిస్టారికల్ ఫిల్మ్'గా నిలిచింది. ఇందులో విక్కీ కౌశల్ శంభాజీ పాత్రలో జీవించి పోయాడు, రష్మిక మందన్నా, అక్షయ్ ఖన్నా కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ వారం తెలుగులో కూడా రిలీజ్ అవుతోంది. దీంతో లెక్క మరింత పెరిగే అవకాశం ఉంది. 'పద్మావత్' %-% 580 కోట్లు బాలీవుడ్ దర్శక దిగ్గజం సంజయ్ లీలా భన్సాలీ రూపొందించిన 'పద్మావత్' 2018లో విడుదలై అద్భుతమైన వసూళ్లు సాధించింది. దీపికా పదుకొణే, రణవీర్ సింగ్, షాహిద్ కపూర్ నటించిన ఈ సినిమా విజువల్ మాస్టర్ పీస్‌గా నిలిచింది. రాజపుత్ రాణి పద్మావతి కథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం విడుదలకు ముందు ఎన్నో వివాదాల్లో చిక్కుకుంది. అయితే విడుదలైన తర్వాత అంచనాలకు మించి ప్రేక్షకుల మద్దతును పొందింది. ప్రపంచవ్యాప్తంగా రూ. 580 కోట్ల గ్రాస్ వసూలు చేసి హిస్టారికల్ మూవీస్ లిస్టులో రెండవ స్థానాన్ని దక్కించుకుంది. 'తన్హాజీ' %-% 373 కోట్లు 2020లో విడుదలైన 'తన్హాజీ' సినిమా మరాఠీ వీరుడైన సుభేదార్ తన్హాజీ మాలుసారే కథ ఆధారంగా తెరకెక్కింది. అజయ్ దేవగన్ టైటిల్ రోల్ పోషించగా, సైఫ్ అలీ ఖాన్ ప్రతినాయక పాత్రలో కనిపించాడు. ఈ సినిమా కేవలం 3 వారాల్లోనే రూ. 250 కోట్లకు పైగా వసూలు చేయగా, ఫుల్ రన్ లో రూ. 373 కోట్లను రాబట్టి అద్భుతమైన హిట్‌గా నిలిచింది. సినిమాలోని యుద్ధ సన్నివేశాలు, గ్రాండ్ విజువల్స్ ప్రేక్షకులను అబ్బురపరిచాయి. 'బాజీరావు మస్తాని' %-% 355 కోట్లు %శాశ్రీంశీ =ఘుం% - మజాకా.. ఎక్కడ తేడా కొట్టింది? 2015లో వచ్చిన 'బాజీరావు మస్తాని' చిత్రాన్ని దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ అత్యద్భుతంగా తెరకెక్కించారు. బాలీవుడ్ హిస్టారికల్ మూవీస్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్‌గా నిలిచిన ఈ సినిమాలో రణవీర్ సింగ్, దీపికా పదుకొణే, ప్రియాంకా చోప్రా కీలక పాత్రల్లో నటించారు. బాజీరావు-మస్తాని ప్రేమకథ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ. 355 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. 'ఛావా' సినిమా సృష్టించిన రికార్డులు చూస్తుంటే బాలీవుడ్‌లో ఇకపై మరిన్ని హిస్టారికల్ మూవీస్ వచ్చేలా ఉన్నాయనిపిస్తోంది. ఈ చిత్రాలు ప్రజల్లో చరిత్రపై ఆసక్తిని పెంచడంతో పాటు, భారీ వసూళ్లు రాబట్టే సత్తా కూడా చాటుతున్నాయి. మరి ఈ హిస్టారికల్ హిట్ లిస్టులో నెక్స్ట్ ఏ సినిమా చేరుతుందో చూడాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com